## డా.బి. ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలపై సమీక్ష సమావేశం,





**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, 135 వ జయంతి వేడుకలు ఏప్రిల్ 14వ తేదీన నిర్వహించడానికి, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లోని ప్రాణహిత గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాల్ నందు సమీక్ష సింగరేణి అధికారులు సమావేశం నిర్వహించారు, సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. సి హెచ్. చిరంజీవి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఈ డి. సిహెచ్. చిరంజీవి. మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్టు, ఈ సంవత్సరం కూడా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు, ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లకు విధి విధానాలను రూపొందించారు, ఈ కార్యక్రమంలో జిఎం ఎం. నరసింహారావు, జిఎం (పి సి ఎస్) మదన్మోహన్, ఎస్సీ, ఎస్టి, బీసీ సంఘాల లైజన్, ఆఫీసర్లు, ప్రెసిడెంట్ లు పాల్గొన్నారు

# మావిగన్.. మారీచ!

‘ఊరందరిదీ ఒక దారి అయితే ఉలిపి కట్టెది మరో దారి’ అని అంటారు. అమరావతిని మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాజధానిగా నిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని రాజకీయ పార్టీలూ ఏకాభిప్రాయంతో ఆమోదించగా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రతిపక్ష పార్టీ వైసీపీ మాత్రం వ్యతిరేకించడం ఈ సామెతను గుర్తుచేస్తున్నది. రాష్ట్రం ఏర్పడిన 12 ఏళ్ల తర్వాత మా రాజధాని ఇది అని అధికారికంగా చెప్పుకోవలసి రావడమే దౌర్భాగ్యం అనుకుంటే సదరు బిల్లును కూడా వ్యతిరేకించడాన్ని ఏమనుకోవాలి? పిచ్చికి మందు ఉంటుంది గానీ అసూయ, ద్వేషాలకు మందు ఉండదు. రాష్ట్ర రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందుతున్న సమయంలోనే తాను మళ్లీ అధికారంలోకి వస్తే రాజధానిని మారుస్తానని ప్రకటించడంతో పాటు మచిలీపట్నం --విజయవాడ--గుంటూరును కలిపి ‘మావిగన్’ పేరిట రాజధానిని ఏర్పాటు చేసుకోవచ్చునని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన ప్రకటనతో రాష్ట్ర ప్రజలే కాకుండా వైసీపీ నాయకులు కూడా నిర్ఘాంతపోయారు. అమరావతి అనే పేరు ఉచ్చరించడానికి కూడా జగన్‌రెడ్డి ఎందుకు ఇష్టపడటం లేదో తెలియదు. అమరావతిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి రెండు లక్షల కోట్ల రూపాయలు అవసరమని, అంత డబ్బును ఒకేచోట ఖర్చు చేస్తే మిగతా ప్రాంతాల పరిస్థితి ఏమిటని ఆయన పాత పాటనే అందుకున్నారు. అమరావతి నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్ నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదు. రైతులు ఉదారంగా ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి విక్రయించడం ద్వారా వచ్చిన డబ్బుతోనే మౌలిక సదుపాయాలు, నిర్మాణాలు చేపడుతున్నారు. అమరావతి అనేది సెల్ఫ్ సస్టెయినబుల్ ప్రాజెక్టు అని తెలిసి కూడా గతంలో చేసిన దుష్ప్రచారాన్ని జగన్‌రెడ్డి మళ్లీ మొదలుపెట్టారు. ఇలాంటి అసంబద్ధ ఆలోచనలు, నిర్ణయాలు, చర్యల వల్ల గత ఎన్నికల్లో చావుదెబ్బ తిన్నప్పటికీ తమ నాయకుడి వైఖరిలో మార్పు రాకపోవడాన్ని వైసీపీకి, జగన్‌కు మద్దతుగా నిలుస్తున్న బుద్ధిజీవులు కూడా జీర్ణించుకోలేకపోతున్నారు. గతంలో జరిగిందేదో జరిగిపోయింది, ఇకనైనా రాజధాని గురించి మాట్లాడకపోవడం మంచిది అని పలువురు సలహాలు కూడా ఇస్తున్నారు. అయినా ఇవేవీ పట్టని జగన్‌రెడ్డి ఇప్పుడు మూడు రాజధానులను పక్కనపెట్టి ‘మావిగన్’ అనే కొత్త పేరును తెరపైకి తెచ్చారు. ఈ పేరు చెబుతున్నప్పుడు ఆయన స్వరంలో అంతులేని వెటకారం ధ్వనించింది. అమరావతి విషయంలో జగన్‌రెడ్డి వైఖరి వెల్లడి అయిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు అదృష్టవంతుడు అని మరోమారు రుజువైంది. జగన్‌రెడ్డి వంటి వ్యక్తి రాజకీయ ప్రత్యర్థిగా ఉండటాన్ని మించిన అదృష్టం ఏముంటుంది? 2024 ఎన్నికల్లో చంద్రబాబు బంపర్ మెజారిటీతో అధికారంలోకి రావడానికి కారణం ఏమిటి? తెలుగుదేశం--జనసేన--బీజేపీ ఒక కూటమిగా ఏర్పడటమా? లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రా? చంద్రబాబు జైలుకు వెళ్లడమా? లేక చంద్రబాబు రాజకీయ వ్యూహాలా?

ఇవేవీ కావు-- అప్పుడు ముఖ్యమంత్రిగా ఉండిన జగన్మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ముఖ్యమంత్రి ఎలా వ్యవహరించకూడదో అలా వ్యవహరిస్తూ అరాచకాలను పెంచి పోషించడం ద్వారా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేశారు. 2019కి పూర్వం జగన్‌రెడ్డి ఎలాంటి వారో, ఆయన నైజం ఎటువంటిదో ప్రజలకు తెలియదు. దివంగత రాజశేఖరరెడ్డి కుమారుడిగా ఆయనను అభిమానించారు. జగన్‌రెడ్డిలో రాజశేఖరరెడ్డిని చూసుకున్నారు. ఈ కారణంగానే 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్‌రెడ్డికి కట్టబెట్టారు. ఇక అప్పటి నుంచి జగన్‌రెడ్డి నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధపడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు తత్వం బోధపడింది. ఫలితమే బంపర్ మెజారిటీతో కూటమి అధికారంలోకి వచ్చింది. సరే జరిగిపోయిందేదో జరిగిపోయింది అని ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీలు ఆత్మపరిశీలనకు ఉపక్రమిస్తాయి. తప్పు ఎక్కడ జరిగిందో గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకుంటాయి. సదరు పొరపాటు మళ్లీ జరగబోదని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తాయి. జగన్‌రెడ్డి ఈ ప్రాథమిక సూత్రాన్ని కూడా పట్టించుకోవడం లేదు. రాజకీయాల్లో అయినా, మరెందులో అయినా వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ఎదగడానికి ప్రయత్నించడం సహజం. అయితే తాను అనుకున్నదే నిజమని నమ్మే జగన్‌రెడ్డి మరో అభిప్రాయం వినడానికే ఇష్టపడరు. ఈ క్రమంలో హైహై నాయకా అనే భజనపరులే ఆయన చుట్టూ ఏర్పడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా వ్యతిరేకత ఆయన దృష్టికి వెళ్లకుండా పరదాలు కప్పారు. 2019 ఎన్నికలతో పోలిస్తే ప్రజల్లో జగన్‌కు మద్దతు పెరిగిందని నమ్మబలికారు. 2019లో దాదాపు యాభై శాతం ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ బలం 55 శాతం దాటిందని తాము భ్రమించడమే కాకుండా జగన్‌రెడ్డిలోనూ భ్రమలు కల్పించారు. ప్రజలకు డబ్బు పంచితే గంపగుత్తగా ఓట్లు పడతాయని కాకి లెక్కలు వేసుకున్నారు. ఈ భజన బృందం మాటలు నమ్మిన జగన్‌రెడ్డి ‘వై నాట్ 175’ అనే నినాదాన్ని ఎత్తుకున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత డామిట్ కథ అడ్డం తిరిగింది అని తెలిసి కూడా నెపాన్ని ఈవీఎంలపై తోసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావస్తోంది.

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే

మొదటిపేజీ తరువాయి

ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# ఆరు గ్యారంటీలు అమలైనట్లు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం:

మొదటిపేజీ తరువాయి

హుజూరాబాద్ గ్రామీణం: రాష్ట్రంలోని ఏ గ్రామంలోనైనా ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని, అమలు కాలేదని తాను నిరూపిస్తే ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోతారా? అని సీఎం రేవంత్‌రెడ్డికి.. కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం సిర్సపల్లి శివారులో ప్రతిపాదిత డంపింగ్ యార్డు స్థలాన్ని శనివారం ఆయన స్థానిక భాజపా నాయకులు, గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రికి దమ్ముంటే తన సవాల్‌ను స్వీకరించాలన్నారు. గతంలో బిహార్, దిల్లీ, మహారాష్ట్ర, హరియాణా ఎన్నికలకు రేవంత్‌రెడ్డి స్టార్ క్యాంపెయినర్‌గా వెళ్లారని, తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామని చెప్పడంతో అక్కడి ప్రజలు వాస్తవాలు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టారన్నారు. ఇప్పుడు కేరళలోనూ అలాగే ప్రచారం చేస్తున్నారని, డబ్బు మూటలు పంచడానికే ముఖ్యమంత్రి కేరళ వెళ్లారని ఆరోపించారు. అక్కడి ప్రజలు, మీడియా తెలంగాణలో పర్యటిస్తే ఆరు గ్యారంటీల అమలుపై వాస్తవాలు తెలుస్తాయన్నారు. అబద్ధాలు ఆడటంతో రేవంత్‌రెడ్డికి ఆస్కార్ కంటే పెద్ద అవార్డు ఇవ్వాలని ఎద్దేవా చేశారు. డంపింగ్ యార్డు ఏర్పాటును అప్పటి భారాస ప్రభుత్వం ప్రతిపాదించగా, ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు అమలు చేస్తోందని అన్నారు.

# డొనాల్డ్ ట్రంప్ చెప్పినట్లే కేంద్రం పాలన: మహేశ్‌కుమార్ గౌడ్

మొదటిపేజీ తరువాయి

ఆదిలాబాద్ అర్బన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పినట్లు కేంద్ర ప్రభుత్వం నడుస్తోందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ ధ్వజమెత్తారు. శనివారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాకేంద్రాలకు వచ్చిన ఆయన డీసీసీ కార్యవర్గ సమావేశాల్లో మాట్లాడారు. భాజపా, ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ సంస్థలు దేవుడి మీద ప్రమాణం చేస్తూ ఆ దేవుడినే మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికలు వచ్చినపుడు శ్రీరాముడు, ఆంజనేయుడు గుర్తుకు వస్తారా?అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా.. దేశానికి తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. ఇంధన ధరలను పెంచి ప్రజలపై భారం మోపుతున్నారన్నారు. భాజపా మతం పేరుతో ఓట్లు అడిగితే కాంగ్రెస్ పార్టీ విద్య, వైద్యం, వ్యవసాయం, అభివృద్ధి పేరుతో ఓట్లు అడుగుతుందన్నారు.

మరోవైపు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన భారాస పనైపోయిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్లు దోచుకుని కేసీఆర్ ఫామ్ హౌజ్‌కే పరిమితమయ్యారని విమర్శించారు. కేటీఆర్, హరీశ్‌రావు కుర్చీ కోసం కొట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 101 సీట్లు సాధిస్తుందని జోస్యం చెప్పారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో గెలిచి రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా

మొదటిపేజీ తరువాయి

ఖానాపూర్: నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక ఆదివారానికి వాయిదా పడింది. ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అధికారులతో ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే సమావేశం నుంచి ఎమ్మెల్యే బయటకు వెళ్లిపోయారు. మరోవైపు మున్సిపల్ కార్యాలయం ఎదుట భాజపా, బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులను ఆయన బెదిరిస్తున్నారని ఆక్షేపించారు.

ఖానాపూర్ మున్సిపాలిటీలో మొత్తం 12 కౌన్సిలర్ స్థానాలు ఉన్నాయి. ఇటీవల ఎన్నికల్లో బీఆర్ఎస్ 4, భాజపా 4, కాంగ్రెస్ 3, స్వతంత్రులు ఒకరు గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థి, ఎక్స్ అఫీషియో ఓటుతో కాంగ్రెస్ బలం ఐదుకు చేరింది. ముందుగా ఛైర్‌పర్సన్ ఎన్నిక వేళ భాజపా అభ్యర్థి మౌనిక పేరును అధికారులు ప్రతిపాదించారు. దీనిపై ఎమ్మెల్యే బొజ్జు అభ్యంతరం వ్యక్తం చేశారు. ముందుగా భాజపా అభ్యర్థి పేరు ఎలా ప్రతిపాదిస్తారంటూ ఆందోళనకు దిగారు. ఈ గందరగోళం నడుమే ఛైర్మన్ ఎన్నికను అధికారులు ఆదివారానికి వాయిదా వేశారు.

# గజ్వేల్ ఘటన..

## రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే: హరీశ్

మొదటిపేజీ తరువాయి

గజ్వేల్: గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి డీసీసీ అధ్యక్షురాలు, కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీగా వెళ్లారు. ఆఫీసులో సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో పెట్టి, కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ ఘటనను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే జరిగిందన్నారు. ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడిగా పేర్కొన్నారు. ఈ దాడిని పోలీసులు ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. క్యాంపు ఆఫీసుపై దాడులు చేస్తుంటే శాంతిభద్రతలు ఉన్నట్లా.. లేనట్లా? అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలపై దాడులు జరగడం సిగ్గుచేటని మండిపడ్డారు.

# రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా పనిచేయాలి: జస్టిస్ బీవీ నాగరత్న

మొదటిపేజీ తరువాయి

ప్రజాస్వామ్య పాలనను పరిరక్షించడానికి.. భారత ఎన్నికల సంఘం , కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్..తదితర రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా పనిచేయాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న అన్నారు. ఎన్నికల సంఘంతో పాటు ఇతర కేంద్ర సంస్థలు కూడా రాజకీయాలకు అతీతంగా.. స్వయంప్రతిపత్తితో పని చేయడం ముఖ్యమన్నారు. పట్నాలోని చాణక్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జస్టిస్ బీవీ నాగరత్న మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ జవాబుదారీతనాన్ని పర్యవేక్షించడానికి ప్రత్యేక సంస్థలను ఏర్పాటు చేశారని న్యాయమూర్తి పేర్కొన్నారు.

### ఎన్నికల నిర్వహణ

దేశంలో ఎన్నికలు నిర్వహించడం అనేది ఒక రొటీన్ పని మాత్రమే కాదని..దేశం ముందుకు వెళ్లడానికి చేపట్టే ప్రక్రియ అని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఆ ప్రక్రియపై ఈసీ నియంత్రణ కలిగి ఉండాలన్నారు.

# సీఐడీ విచారణకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సీఐడీ విచారణకు హాజరయ్యారు. ఈ ఏడాది జనవరి 29న హుజూరాబాద్‌లో సమ్మక్క జాతర వేళ గొడవ చోటుచేసుకుంది. పోలీసుల విధుల్లో అడ్డంకి, దూషణలు, మతవిద్వేష వ్యాఖ్యలు చేసినట్లు కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు అయింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సీఐడీకి అప్పగించింది. కౌశిక్‌రెడ్డితో పాటు ఆయన భార్య శాలినిరెడ్డి హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయానికి వచ్చారు.

# దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్లు కోల్పోతాయనడం అవాస్తవం - మోదీ

మొదటిపేజీ తరువాయి

కేరళలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలయ్యిందని, భాజపా నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పథనంథిట్టలోని తిరువళ్ల మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన ఆయన.. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. జనాభా నియంత్రణ వల్ల దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్లను కోల్పోతాయని వస్తోన్న వాదనలు అవాస్తవమన్నారు.

**రైల్వే ప్రాజెక్టును వదిలేశారు: మోదీ**

కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు.

# భారత్ వస్తున్న ఇరాన్ చమురు

మొదటిపేజీ తరువాయి

వాస్తవంగా శనివారంనాటికి గుజరాత్‌లోని వడినార్‌కు చేరుకోవాల్సి ఉంది. అయితే మళ్లీ ఇప్పుడు చైనాలోని ‘డోంగ్యింగ్’ గమ్యస్థానంగా ఉందని మీడియా కథనాలు పేర్కొన్నాయి. “నౌకలోని ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (ఏఐఎస్) ట్రాన్స్‌పాండర్ చూపిస్తున్న గమ్యస్థానమే అంతిమమని చెప్పలేం. ప్రయాణ సమయంలో అది ఎప్పుడైనా మారే అవకాశం ఉంటుంది” అని కొందరు పేర్కొన్న సంగతి తెలిసిందే.

‘బాబ్ అల్ మాండెబ్’ ఇరాన్ నెక్ట్స్ టార్గెట్ కానుందా..? ఆ పోస్టుకు అర్థం ఏంటి..? మార్చి 4న ఖర్గ్ ద్వీపం వద్ద ట్యాంక్‌లోకి చమురు లోడింగ్ చేశారని.. ఇందులో దాదాపు 6,00,000 బ్యారెళ్ల చమురు ఉండొచ్చని సమాచారం. గతంలో భారత్ (×అంఋ).. ఇరాన్ చమురుకు ప్రధాన కొనుగోలుదారుగా ఉండేది. ఒకానొక సమయంలో మొత్తం చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా సుమారు 11.5 శాతంగా ఉండేది. 2018లో భారత్ రోజుకు సుమారు 5,18,000 బ్యారెళ్ల ఇరాన్ చమురును దిగుమతి చేసుకోగా.. మే 2019 నాటికి అది రోజుకు 2,68,000 బ్యారెళ్లకు తగ్గింది. ఆ తర్వాత, ఇరాన్‌పై అమెరికా ఆంక్షల కారణంగా ఆ దేశం నుంచి చమురు దిగుమతులు పూర్తిగా తగ్గిపోయాయి.

# దేశానికి ఫ్యూచర్ సిటీ అమరావతి

మొదటిపేజీ తరువాయి

**చట్టబద్ధతతో అజేయం**

అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత రావడంతో ఇక భవిష్యత్తులో దీనిని ఎవరూ ఏమీ చేయలేరని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. అన్ని విధాలా సహకరించిన ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఓట్లు పొంది ఎంపీలుగా గెలిచిన వారు రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించడం దారుణమని, జగన్ సూచనల మేరకే వైసీపీ ఎంపీలు అమరావతి నాశనానికి ప్రయత్నించారని మండిపడ్డారు.

**అమరావతి ప్రస్థానం**

విభజన కష్టాల్లో ఉన్నప్పుడు 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాల భూమిని రాజధాని కోసం ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపొందించి, అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తూ ల్యాండ్ పూలింగ్ తెచ్చామని తెలిపారు. గత పాలకులు అమరావతిని ఎడారి, శ్మశానమని అవహేళన చేస్తూ కుట్రలు పన్నారని, ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాసి బ్రాండ్ దెబ్బతీశారని విమర్శించారు.

**భవిష్యత్ నగరం**

అమరావతి దేశానికే ఒక ఫ్యూచర్ సిటీగా మారుతుందని, ఇది విద్య, ఉద్యోగాలకు నెర్వ్ సెంటర్ అని సీఎం అభివర్ణించారు. అమరావతితో పాటు విశాఖ, తిరుపతి వంటి ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని, గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి సంస్థలు వస్తున్నాయని తెలిపారు. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, దానికి అమరావతి చోదక శక్తిగా నిలుస్తుందని వివరించారు.

**వైసీపీ వికృత రాజకీయం**

పార్లమెంటు చట్టం చేసినా వైసీపీ నేతలు ఇంకా అహంకారం ప్రదర్శిస్తున్నారని చంద్రబాబు విమర్శించారు. మూడు ముక్కలాటలతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, పెట్టుబడిదారులను బెదిరించి తరిమివేయడం నీచమని అన్నారు. తుగ్లక్ పాలనతో రాజధానిని పదే పదే మారుస్తామనడం రాజ్యాంగాన్ని అవహేళన చేయడమేనని, ప్రజలకు నష్టం కలిగించే వారిని చరిత్ర క్షమించదని ఆయన హెచ్చరించారు.

**కేంద్రం సహకారం**

డబుల్ ఇంజన్ సర్కారుతో ఏపీకి రావాల్సిన నిధులు వస్తున్నాయని, పోలవరం, అమరావతి, రైల్వే జోన్ వంటి హామీలను సాధించుకుంటున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రస్తుతం రాజధానిలో 56 వేల కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని, 2028 నాటికి ప్రధాన పనులు పూర్తి చేసి, 2029లో ప్రధాని మోదీతో ప్రారంభింపజేస్తామని చెప్పారు.

# నవ క్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ

**•రైతన్న మేలుకో ఆరోగ్యాన్ని కాపాడుకో భూమిని కాపాడు - ఆరోగ్యాన్ని సంరక్షించు**

ఎల్కతుర్తి ఏప్రిల్ 04(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జీలుగుల గ్రామంలో ఉత్తమ పత్తి యాజమాన్య పథకం, ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ నిధి సహకారంతో నవ క్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. బీసీఐ మాస్టర్ ఫీల్డ్ ఫెసిలిటేటర్ వంగ,రఘు మాట్లాడుతూ నిషేధిత అత్యంత విషపూరితమైన పురుగుమందులు మనుషుల ఆరోగ్యానికి పర్యావరణానికి అత్యధిక హాని కలిగిస్తాయని, మనుషుల ఆరోగ్యానికి దీర్ఘకాలంలో క్యాన్సర్ కారక జన్యుపరమైన హార్మోనుల్ల పైన ప్రభావం కలిగిస్తాయని భావితరాల పిల్లలలో కూడా శారీరక మానసిక వైకల్యాన్ని కలిగిస్తాయని రైతులు అర్థం చేసుకొని వాటి వాడకం తగ్గించాలని, అలాగే పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు తప్పక రక్షణ దుస్తులు(పిపిఈ) ధరించాలని,





అనగా ముఖానికి మాస్క్, తలకి హెల్మెట్, శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు, కళ్ళకి అద్దాలు, చేతులకు గ్లాజులు, కాళ్ళకి బూట్లు వేసు కొని స్ప్రే చేయాలని, అలాగే ఎరుపు రంగు గుర్తు కలిగినటువంటి మోనో, ఇతర మందులు వాడరాదని, అలాగే పర్యావరణానికి హాని కలిగించే పురుగు మందుల వాడకాన్ని తగ్గించి, కషాయాలు వాడాలని, పురుగు మందులు కొట్టేటప్పుడు రెండు, మూడు రకాల పురుగు మందులు కలిపి కొట్టరాదని, మార్కెట్లో రిజిస్టర్ చేయబడిన పురుగు మందులను కాంబినేషన్ రూపంలో ఉన్న పెస్టిసైడ్స్ వాడాలని, రైతులు, రైతు కూలీలకు కనీస వేతన చట్ట ప్రకారం కూలీ డబ్బులు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పైన చెప్పిన విషయాలను తప్పక ఆచరిస్తూ తమ ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణను కాపాడాలని, పంట అవశేషాలు నేలలో కలియ దున్నడం వలన భూమిలో సేంద్రియ కర్బనం పెరుగుతుంది, నేలలో పోషకాలు స్థాయి పెరగడం వల్ల కొంత వరకు భూమిలో రసాయన ఎరువులను తగ్గించుకోవచ్చు రైతులు పెట్టుబడి తగ్గించుకొని దిగుబడి పెంచుకోవడంతో పాటు, వాతావరణ మార్పులును అరికట్టవచ్చని తెలుపరు. అనంతరం గ్రామ రైతులతో కలిసి ర్యాలీ చేస్తూ "రైతన్న మేలుకో -ఆరోగ్యాన్ని కాపాడుకో". "రసాయనాలు వద్దు-సేంద్రియలు ముద్దు అంటూ నినాదాలు పలకరు. ఈ కార్యక్రమంలో బీసీఐ సిబ్బంది రాజేందర్ మౌనిక, లత, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెలే కసిరెడ్డి

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.

శనివారం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ లబ్ధిదారులు, పాతకోట మణెమ్మ సాయిలు. దంపతుల గృహ ప్రవేశానికి విచేసిన కల్వకుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. రిబ్బెన్ కట్ చేసి. సత్యనారాయణ వ్రతంలో. పాల్గొన్నారు దంపతులకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, కమిషనర్ శంకర్ నాయక్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ యాద గీతా నరసింహ, మండల అధ్యక్షులు జగన్, వసుప్పుల మానయ్య, విజయ్ నాయక్, పూసల సత్యం ,మెకానిక్ బాబా, కృష్ణ నాయక్ ,కండే సాయి,



పాతకోట రాజు,మేదరి శీను, గుండ్రాతి కుమార్ గౌడ్, వసుపుల శ్రీకాంత్, శీను, సురేష్ నాయక్, ఎండి రఫీక్, తదితరులు పాల్గొన్నారు

# నూతన జ్యువెలరీ షాప్ ప్రారంభం

వెల్దండ,ఏప్రిల్,05(జనస ముద్రం న్యూస్)

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జ్యువెలరీ షాపు ని శనివారం వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచి యెన్నం భూపతి రెడ్డి, షాపు యజమాని బిస్మాచారి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ అనేక రకాల ఉపాధి అవకాశాలను అన్వేషించి మనం ఉపాధి పొందడమే కాకుండా నలుగురికి ఉపాధి కల్పించే వ్యాపారాలను చేయడానికి యువత ముందుకు రావాలన్నారు, ఇలాంటి దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల పరోక్షంగా అనేకమంది ఉపాధి పొందుతారు అన్నారు,ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గోసుల కొండయ్య , తదితరులు పాల్గొన్నారు.



# బహు చక్కని చుక్క అల్లాజి గౌడ్ అక్షర సన్మానం.

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.

ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని. లిటిల్ స్కాలర్స్ హై స్కూల్ 25వ వార్షిక వేడుకల్లో (సిల్వర్ జూబ్లీ వేడుకలు). చుక్క అల్లాజి గౌడ్.గౌడ సంఘం తరపున"ఆత్మీయ సన్మాన వేడుక ఘనంగా జరిగింది. పలువురు గౌడ సంఘ నాయకులు మాట్లాడుతూ, మంచితనం, మానవత్వం, కలబోసిన కారుణ్యమూర్తి చుక్క అల్లాజిగౌడ్ అనే పలువురు వక్తలు తెలిపారు. విద్యావేత్తగా, రాజకీయ నాయకుడిగా. గౌడ కులస్తుల ఆత్మబంధువుగా, లైన్స్ క్లబ్ సేవలో .క్రియాశీల పాత్రగా జేఏసీ నాయకుడిగా. ప్రజలలో 'ఒక క్రియాశీల వ్యక్తిగా అందరి స్నేహశీలిగా అందరి మన్నలు పొందారు"అల్లాజి చేసిన సేవలు"2019 నుండి కాటమయ్య దేవాలయ చైర్మన్ గా-ఉండి దాతలు, కాటమయ్య దేవస్థాన కమిటీ సభ్యుల సహకారంతో దాదాపు కోటి రూపాయలు నిధులు సేకరించి కాటమయ్య. హనుమాన్. మైసమ్మ. పోచమ్మ



.దేవాలయాలను నిర్మించి దేవాలయాన్ని సర్వాంగ సంబరంగాఅభివృద్ధి చేశారు సర్దార్ పాపన్న కొండపై.పాపన్న విగ్రహావిష్కరణ చేసి గౌడ సంక్షేమ భవన్ కు కృషి చేస్తున్నారు పాపన్న గౌడ్ విగ్రహం తాలూకాలో ఎక్కడలేని విధంగా తాలుక గౌడ సంఘం సహకారంతో,గౌడ కులస్తులతో కలిసి ఆవిష్కరణ చేశారు 2023 నుండి కల్వకుర్తి తాలుక గౌడ సంక్షెమ సంఘం అధ్యక్షుడిగా ఉన్నారు ఈ విధంగా 40 ఏళ్ల విద్యా వ్యవస్థలో చేసిన సేవలకు గుర్తింపుగా గౌడ సంఘం తరపున ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సన్మాన కార్యక్రమంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి. సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్ తాలూక గోడ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గంగా రవీందర్ గౌడ్. ఆనగల్లు మండల అధ్యక్షులు. చుక్క నిరంజన్ గౌడ్. ఆమనగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు గజ్జ వెంకటయ్య .దూసకంటి యాదయ్య . సతీష్ గౌడ్.తాలూకా గౌడ సంఘం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో గుడి చైర్మన్ చుక్క అల్లాజి గౌడ్, గంగ రవీందర్ గౌడ్, చుక్క నిరంజన్ గౌడ్, గజ్జె వెంకటయ్య గౌడ్, దూసకంటి యాదయ్య గౌడ్, పల్లె నారయ్య గౌడ్, గజ్జె పెద్ద బాలకృష్ణ గౌడ్, గోదా సతీష్ గౌడ్, గజ్జె నరసింహ గౌడ్, వంకేశ్వరం శేఖర్ , వంకేశ్వరం రమేష్,గజ్జె చిన్న బాలకృష్ణ గౌడ్, గజ్జె యాదయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు టీకాలు ప్రారంభించిన సర్పంచ్ శ్రీనివాసులు

వెల్దండ,ఏప్రిల్,05 (జనసముద్రం న్యూస్)

మండల పరిధిలోని చేర్యూర్ గ్రామంలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమం నిర్వహించారు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది సర్పంచ్ శ్రీనివాసులు సమక్షంలో రైతు పొలాలకు వెళ్లి ఆవులకు, గేదెలకు టీకాలు వేశారు, అనంతరం గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు మాట్లాడుతూ పశు ఆరోగ్యమే రైతు ఆర్థిక భద్రతకు పునాది, అందుకే ప్రతి పశువుకు టీకా వేయించాలని కోరారు, అలాగే ఈ వ్యాక్సినేషన్



వల్ల పశువులలో వచ్చే అంటువ్యాధులను నివారించి పాల ఉత్పత్తిని కాపాడుకోవచ్చని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండల్,వార్డ్ మెంబర్ పురుగుల రమేష్,జాజాల రామచంద్రయ్య, గొర్రె జంగయ్య, మీసాల జంగయ్య, సాయిలు,అలాగే పశు వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు

# ఏజన్సీలో ఏరులైన పారుతున్న మద్యం

**- అధిక ధరలకు మద్యం అమ్మకాలు**
**- విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహణ**
**- గుడి, బడి తేడా లేదు.**
**- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 4, భద్రాచలం:

ఏజన్సీలోని పలు గ్రామాల్లో మంచినీరు లభించని ప్రాంతం ఉందంటే నమ్మవచ్చు కానీ, మద్యం లభించని గ్రామం ఉండదంటే అతిశయోక్తి కాదు. మద్యం ప్రియుల చెంతకు డైరెక్టుగా మద్యాన్ని చేరవస్తూ, మద్యం ప్రియుల పరిసరాల్లోకే మద్యాన్ని తీసుకెళ్తూ ఎంతో మంది యువకులను సైతం మద్యానికి బానిసలను చేస్తున్నారు. క్రమంగా అలవాటు పడిన యువత ఆ తరువాత అనారోగ్యం బారిన పడుతూ నిండు నూరేళ్ళు జీవించాల్సిన వారు నడి వయస్సులోనే మృత్యువాత పడుతున్నారు. దీంతో ఆయా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. భార్య, బిడ్డలు దిక్కులేనివారవుతున్నారు.

భద్రాచలం నియోజకవర్గంలోని ఏజన్సీ ప్రాంతమైన దుమ్ముగూడెం మండలంలో అధిక ధరలకు మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుపుతున్నారు. దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా



సుమారు 500లకు పైగా బెల్టుషాపులు నిర్వహిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. రోజంతా కష్టపడిన మద్యం ప్రియులు తమకష్టాలను మర్చిపోయేందుకు కాస్తంత మద్యం తీసుకుందామని వెళితే... ఇదే అవకాశంగా మద్యం వ్యాపారులు ఎమ్మార్పి ధరలకన్నా రూ.20ల నుంచి రూ.30ల వరకు అధికంగా వసూలు చేస్తూ మద్యం ప్రియులను నిలువునా దోచేస్తున్నారు.

### గుడి, బడి తేడా లేదు...

పల్లెల్లో గుడి, బడి తేడా లేకుండా బెల్టుషాపులు ఏర్పాటు చేస్తూ మద్యం వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగిస్తున్నారు. మద్యం వ్యాపారాన్ని అడ్డుకోవాల్సిన మహిళలు సైతం గ్రామాల్లో ఉపాధి కోసం బెల్టుషాపులు నిర్వహిస్తుండటం కొసమెరుపు. మహిళలను సైతం మద్యం వ్యాపారులు ప్రోత్సహిస్తూ బెల్టు షాపులు నిర్వహించేలా చేస్తున్నారు.

### సరిహద్దు రాష్ట్రాలకు మద్యం సరఫరా...



భద్రాచలం నియోజకవర్గంలోని సరిహద్దు రాష్ట్రాలకు తెలంగాణ మద్యాన్ని సరఫరా చేస్తూ కోట్లాది రూపాయలను అక్రమ మార్గంలో సంపాదిస్తున్నారు. ఏజన్సీ ప్రాంతం కావడంతో ఇక్కడ అధికారుల తనిఖీలు, నిఘా ఉండదని భావిస్తున్న మద్యం వ్యాపారులు ఇక్కడి నుండి సరిహద్దు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, చతీస్ ఘడ్, ఒడిస్సా రాష్ట్రాలకు తెలంగాణ మద్యాన్ని సరఫరా చేస్తూ అక్రమ మార్గంలో కోట్ల రూపాయలు సంపాదిస్తున్నట్లు విమర్శలున్నాయి. ఇకనైనా సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలం నియోజకవర్గంలోని భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో జరుగుతున్న అక్రమ మద్యం వ్యాపారంపై దృష్టిసారించాలని, బెల్టుషాపులను నిర్మూలించాలని బాధిత కుటుంబాలు పత్రికా ముఖంగా కోరుతున్నాయి.

# నిరుపేద కుటుంబానికి అండాగా ఉప్పల ట్రస్ట్ అండ

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.

శనివారం ఆమనగల్లు మున్సిపాలిటీ విటాయిపల్లి 10వ వార్డు లో సభావాట్ రెడ్డి నాయక్. ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉప్పల వెంకటేష్. 30 బస్తాల సిమెంట్ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మంచుకొండ జగదీష్ ,బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు శంకర్ నాయక్ మాజీ సర్పంచ్ సాలయ్య, చంద్రు నాయక్ , వెంకట్ రెడ్డి ,జంగాచారి , మల్లయ్య పాపయ్య వీరేశం శివ తదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రిసహాయనిది 394000 రూపాయల చెక్కులను అందించిన బండి రమేష్

జనసంద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 5

కూకట్పల్లి నియోజకవర్గం, 1) ఫతేనగర్ కి చెందిన మొహమ్మద్ సబ్బజ్ ఖాన్ ం/శీ ఒమేర్ ఖాన్ మొహమ్మద్ కి 41,000/-రూపాయలు చెక్.2) బాలనగర్ డివిజన్ కి చెందిన పూర వీరేశం గౌడ్ ం/శీ కూర ముత్యాలు గౌడ్ గారికి 60,000/ రూపాయలు చెక్ 3) మూసాపెట్ డివిజన్ కి చెందిన పందులోలు స్వాతి ఞ/శీ శ్రీనివాస్ లేట్ కి 60,000/-రూపాయల చెక్ 4) కూకట్పల్లి కి చెందిన లులకపు వినయ్ ం/శీ లూలకపు లక్ష్మణ్ కి 60,000/- రూపాయల చెక్కు 5) బాలనగర్ డివిజన్ కి చెందిన ం /శీ తన్నీరు అంజయ్య కి 60,000/రూపాయల చెక్ 6) మూసాపేట్ డివిజన్ కి చెందిన మొహమ్మద్ సిరాజ్ ఎ/శీ మొహమ్మద్ అలీ గారికి 60,000/- రూపాయల చెక్కు 7) బాలనగర్ డివిజన్ కి చెందిన కాసుల ప్రమీల ఎ/శీ కాసుల జనార్ధన్ గారికి 53,000/- రూపాయలచెక్కులు మంజూరైనవి. కూకట్పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయానిదికి అర్జీ పెట్టుకోవడం



జరిగింది. 3,94,000/-రూపాయల ముఖ్యమంత్రి సహానిది మంజూరు అయినవి, అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా వారి శనివారం రోజున హేమ దుర్గా భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, శ్రీ బండి రమేష్ కి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గాలి బాలాజీ, పుష్ప రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్ , గంధం రాజు ,పులి శివకుమార్ గౌడ్ ,గోపాల్ చౌదరి, రంగమోహన్ ,అక్బర్ ,ప్రసన్నకుమార్, మధు, మహేందర్, కలికోట బాలరాజు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ ఎన్నికల ప్రచారంలో అరన్మూలలో కాంగ్రెస్ శక్తి ప్రదర్శన.

**•పుల్లాడ్ స్ట్రీట్ కార్నర్ సమావేశంలో కర్ణాటక మంత్రి కె.జె. జార్జ్, ఏఐసీసీ కార్యదర్శి జరిత, రాష్ట్ర నాయకుడు తుళ్లూరి బ్రహ్మయ్య పాల్గొన్నారు.**

**• అరన్మూల, పతనంతిట్ట జిల్లా కేరళ:**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

కేరళలో జరగనున్న శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా పతనంతిట్ట జిల్లాలోని అరన్మూల అసెంబ్లీ నియోజకవర్గం పుల్లాడ్ ప్రాంతంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశం కాంగ్రెస్ పార్టీకి ఉత్సాహాన్ని నింపింది.



ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎనర్జీ మినిస్టర్ కె.జె. జార్జ్ ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఏఐసీసీ కార్యదర్శి జరిత మాట్లాడుతూ, కేరళలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు పెరుగుతోందని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తుళ్లూరి బ్రహ్మయ్య మాట్లాడుతూ, స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, ప్రజలు పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు హాజరై నాయకుల ప్రసంగాలపై ఆసక్తి కనబరిచారు. సమావేశం ఉత్సాహభరితంగా సాగింది.కేరళ ఎన్నికల ప్రచారంలో కర్ణాటక ఎనర్జీ మినిస్టర్ కేజే జార్జ్ తో ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నేత తుళ్లూరు బ్రహ్మయ్య..

# పార్కులో పిల్లల కోసం ఏర్పాటుచేసిన ఆటో వస్తువులను పరిశీలించిన మందాడి శ్రీనివాసరావు



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 5

కూకట్పల్లి కేపిహెచ్బి డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస రావు 6వ ఫేస్ లోని పీవీ నరసింహారావు పార్కులో పిల్లల కోసం ఏర్పాటుచేసిన ఆట వస్తువులకు సంబంధించి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులోని మౌలిక సదుపాయాలు విషయం లో ప్రజలందరికీ ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులును కోరారు. అలాగే ప్రజలు ఆరోగ్యం కోసం ప్రతి రోజు ఒక గంట వ్యాయామానికి కేటాయించాలని. కెపిహెచ్బి డివిజన్ లోని గత పది ఏళ్ల కాలం నుంచి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో అనేక పార్కులు, క్రీడా మైదానాలు పిల్లలకి సంబంధించిన ఆట పరికరాలు అన్ని ఏర్పాటు చేశామని.. పిల్లలకు కూడా క్రీడల పట్ల అవగాహన పెంచి వారి మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని కాపాడే చర్యలు తీసుకునే విధంగా తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని కోరారు ..ఈ కార్యక్రమంలో ఏఈ రాజీవ్ మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు...

# జిలుగుల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తౌటం నరేందర్**

ఎల్కతుర్తి ఏప్రిల్ 04 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో గ్రామ సర్పంచ్ ఘన బోయిన సృజన రాజు యాదవ్ అధ్యక్షతన. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లబ్ధిదారులు గూటం కవిత భర్త భగవాన్ రెడ్డి కి విలువైన 45,000 వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ



అధ్యక్షుడు తౌటం నరేందర్ మాట్లాడుతూ, పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని అర్హులైన ప్రతి ఒక్కరికి సహాయం అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గూటం జోగి రెడ్డి, రావుల రమేష్, మాజీ ఉప సర్పంచ్లు తంగేళ్ల ప్రవీణ్ కుమార్, ముచ్చ బుచ్చిరెడ్డి, ముచ్చ తిరుపతి రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) - 2005 ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు రికార్డ్ వివరాలు తెలుసుకోవచ్చు :- RTI శ్రీకాంత్ గుప్త

**జనసముద్రం న్యూస్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 04) కందుకూర్**






సమాచార హక్కు చట్టం (=×) ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు పుస్తకం (రావతీజఱషవ దీశీశీ) వివరాలను పొందవచ్చుని, అది రహస్యమైన పత్రం కాదని స్పష్టం చేస్తోంది. 2013లో కేంద్ర సమాచార కమిషన్ (జ×జ) ఇచ్చిన ఒక కీలక తీర్పు ఆధారంగా ఈ కథనం రూపొందించబడింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇక్కడ ఉన్నాయి:

## 1. ప్రధానాంశం: సర్వీసు పుస్తకం రహస్యం కాదు

చాలా సందర్భాల్లో పౌర సమాచార అధికారులు (ూ×ూం), ఉద్యోగి యొక్క సర్వీసు పుస్తకం అనేది వారి వ్యక్తిగత సమాచారమని (సెక్షన్ 8(1)(ు) కింద) చెప్పి ఇవ్వడానికి నిరాకరిస్తుంటారు. కానీ ఈ కథనం ప్రకారం:

ప్రభుత్వ ఉద్యోగికి సంబంధించిన విద్యార్హతలు, నియామక వివరాలు, పదోన్నతులు (ూతీశీఎశీఱశీఅం), బదిలీలు మరియు క్రమశిక్షణ చర్యల వంటి వివరాలు పబ్లిక్ డొమైన్ లో ఉండాలి.

సెక్షన్ 10 (ూవజవతీఱఎఅశ్రీఱఎ జశ్రీఱబంవ) ప్రకారం, ఒకవేళ సర్వీసు పుస్తకంలో ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా వంటి వ్యక్తిగత వివరాలు ఉంటే, వాటిని మాత్రమే మరుగుపరిచి (మీంంఎఱఅస్త్ర), మిగిలిన సమాచారాన్ని దరఖాస్తుదారునికి అందించవచ్చు.

## 2. కథనంలో పేర్కొన్న కీలక తీర్పు

కేసు వివరాలు: చేతన్ కొఠారి వర్సెస్ వెస్ట్రన్ రైల్వే (కేసు నెం: CIC/AD/A/2012/002874, తేదీ: 13.05.2013).

ఈ కేసులో దరఖాస్తుదారు ఒక ఉద్యోగి సర్వీసు పుస్తకాన్ని కోరగా, అధికారులు నిరాకరించారు.

కేంద్ర సమాచార కమిషన్ ఈ వాదనను తోసిపుచ్చుతూ, సర్వీసు పుస్తకంలోని వివరాలను బహిర్గతం చేయడం వల్ల సదరు ఉద్యోగికి ఎలాంటి నష్టం వాటిల్లదని, ఇది పారదర్శకతలో భాగమని తీర్పునిచ్చింది.

## 3. సర్వీసు పుస్తకం ద్వారా ఏమి తెలుసుకోవచ్చు?

ఒక ఉద్యోగిపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు లేదా అక్రమ నియామకాలు జరిగినప్పుడు సర్వీసు పుస్తకం కీలక సాక్ష్యంగా మారుతుంది: ఉద్యోగంలో చేరడానికి అనుసరించిన పద్ధతులు. సెలవులు మరియు ఇంక్రిమెంట్ల వివరాలు. ఉద్యోగిపై ఉన్న విచారణలు లేదా గతంలో తీసుకున్న క్రమశిక్షణ చర్యలు.

## 4. అధికారుల బాధ్యత

సెక్షన్ 4(1)(ఎ) ప్రకారం: ప్రతి ప్రభుత్వ కార్యాలయం తమ ఉద్యోగుల వివరాలను స్వచ్ఛందంగా వెల్లడించాలి.

సెక్షన్ 22: ఈ చట్టం ఇతర పాత చట్టాల కంటే శక్తివంతమైనది (ూజవతీతీఱుఅఅస్త్ర వటటవఛ్), కాబట్టి పాత నిబంధనలను సాకుగా చూపి సమాచారం ఆపడానికి వీలులేదు.

## ముగింపు:

మీరు ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘనలపై పోరాడుతున్నప్పుడు, సంబంధిత అధికారుల సర్వీసు రికార్డులను అడగడానికి ఈ సమాచారం మీకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

ఒక ముఖ్య గమనిక: =× దరఖాస్తు చేసేటప్పుడు, మీరు కేవలం "అవినీతిని నిరోధించడానికి లేదా పారదర్శకత కోసం" ఈ సమాచారం కోరుతున్నామని పేర్కొంటే మీ దరఖాస్తు మరింత బలంగా ఉంటుంది. ప్రజాసమస్యలు పరిష్కారం కోసం ఫోన్ నెం 9032218340 ను సంప్రదించగలరు.

# మానవతా దృక్పథాన్ని చాటుకున్న గోదావరి డిసిసి కల్చరల్ సెక్రెటరీ సాల్మన్ రాజ్.

**మెదక్ జిల్లా, ప్రతినిధి ఏప్రిల్ 04 ( జన సముద్రం న్యూస్):-**



గోదావరి డిసిసి పరిధిలో ఆర్మూర్ కేంద్రంలో నిర్వహిస్తున్న చెవిటి మూగ జీడి సిఎస్ఐ హాస్టల్ కు విద్యార్థులను ఆదుకునే దిశలో గోదావరి డిసిసి కల్చరల్ సెక్రెటరీ ప్రొడ్యూటర్ సాల్మన్ రాజ్ 50 కిలోల సన్నబియ్యాన్ని అసలు విద్యార్థులకు శనివారం నాడు అందించి తన మానవతల దృక్పథాన్ని చాటుకున్నారు. ఇది ఇలా ఉండగా జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను కలిగి నా అంగవైకల్యం చెందిన విద్యార్థుల కోసం నా వంతు సహకారాన్ని అందించినట్టు అని తెలిపారు. ఇట్టి చెవిటి మూగ విద్యార్థులను ఆదుకునేది కోసం తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించే విధంగా అందరూ సహాయ సహకారాలు అందించాలని జి డి సి సి కల్చరల్ సెక్రెటరీ సాల మోహన్ రాజ్ కోరారు పుట్టినరోజులకు పెండ్లి అనివర్సరీలకు వృధా ఖర్చు చేయకుండా ఆర్మూర్లో నిర్వహిస్తున్న చెవిటి మూగ విద్యార్థుల భవిష్యత్తు కోసం తమ వంతు సహకారాలు అందించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో హాస్టల్ పాఠశాల మేనేజర్ సువర్ణ కిరీటి . పాఠశాల ప్రిన్సిపల్ శాంత మూర్తి రైట్ రేవా. శ్రీనివాస్ రావు అయ్యగారు తదితరులు పాల్గొన్నారు

# క్యాతనపల్లి మున్సిపల్ పాలకవర్గం ఎన్నిక,






**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 4, 2026:**

మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ల పరోక్ష ఎన్నికలు నిర్వహించడం జరిగిందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శనివారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన ఎన్నిక కార్యక్రమానికి బెల్లంపల్లి సబ్ కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు మనోజ్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం పరోక్ష ఎన్నికకు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ప్రత్యక్ష ప్రసారం ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గా గొడిసెల సంధ్యారాణి, వైస్ చైర్ పర్సన్ గా మిట్టపెల్లి సరిత లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలి,

**•తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 4, 2026:**





గోదావరి పుష్కరాల నిర్వహణకు పూర్తి కార్యచరణ సిద్ధం చేయాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని గోదావరి నది తీరంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, చెన్నూర్ తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, దేవాదాయ, విద్యుత్, రహదారులు భవనాల శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో పుష్కర ఘాట్ ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు దక్షిణాది కుంభమేళా తరహాలో ఉంటాయని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదావరి నది పరివాహకంలో అనువైన ప్రాంతాలలో పుష్కరాల ఏర్పాట్ల కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, ప్రజా రవాణా వ్యవస్థ, పుష్కర ఘాట్ ప్రాంతాలలో లైటింగ్, త్రాగునీటి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ ఏర్పాట్లలో భాగంగా చెన్నూర్ పట్టణంలోని మహంకాళి కాలనీ నుండి పుష్కర ఘాట్ వరకు నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుష్కరాలలో భక్తుల సంఖ్య అంచనా ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, వెలుతురు, పారిశుద్ధ్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తుల సంరక్షణ దిశగా పుష్కర స్నానాల ప్రాంతాలలో ముందస్తు అప్రమత్తత చర్యలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గోదావరి నది తీర ప్రాంతాలలో పుష్కరాల కొరకు ప్రభుత్వం 500 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని, క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి పుష్కరాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో స్మశాన వాటిక ఏర్పాటు కొరకు 1 కోటి రూపాయలు కేటాయించి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ చెన్నూర్ గోదావరి తీరంలో పుష్కర స్నానాలకు రోజుకు 2 లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని, పార్కింగ్, వాహనాల నియంత్రణ కొరకు అంతర్గత రహదారుల విస్తరణ, మున్సిపల్ పరిధిలోని రహదారుల విస్తరణ, మూత్రశాలలు, దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదుల ఏర్పాటు శాశ్వత ప్రాతిపదికన చేసే విధంగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. పుష్కర ఏర్పాట్లలో భాగంగా ఫిబ్రవరి 2027 నాటికి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో ఆర్.టి.సి. బస్ డిపో ఏర్పాటులో భాగంగా కొనసాగుతున్న పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు...





**- ఏప్రిల్ 23 నుంచి 26 వరకు శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు....**

**మెదక్ జిల్లా, ప్రతినిధి ఏప్రిల్ 04( జన సముద్రం న్యూస్):-**

మెదక్ పట్టణం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో 36 వ బ్రహ్మోత్సవ సమహ్వానం విచ్చేసిన మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధికా, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు కంచి మధుసూదన్, కౌన్సిలర్స్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుంచి 26 వరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల్లో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ దొంతి లక్ష్మీ ముత్యం గౌడ్, పబ్బ రాజమణి, మాయ గంగామణి, కాంగ్రెస్ నాయకులు కానుగు భూపతి రాజ్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం చేపట్టాలి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్:04**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకాన్ని వేగవంతం చేయడానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో సహకరించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు

శనివారం హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలాల వారీగా ఇప్పటికే అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు (ఏఈఆర్ఓలు)బూత్ లెవెల్ అధికారులకు బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకంపై సమావేశాలు నిర్వహించినందున ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం తీసుకోవాలని సూచించారు ఇంకా సమావేశాలు జరగని ప్రాంతాల్లో వెంటనే సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు బూత్ లెవెల్ అధికారులు సంబంధిత యాప్‌పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని ఓటరు వివరాల మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు

ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి ఇప్పటికే 61.25 శాతానికి చేరుకుందని తెలిపారు మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ప్రతి మండలంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం పెంచి బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా ఖచ్చితత్వంతో సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి,





**•తెలంగాణరాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 4, 2026:**

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ ల తో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ఓటర్ల మ్యాపింగ్, బూత్ స్థాయి అధికారుల శిక్షణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి సాధించాలని, బూత్ స్థాయి అధికారులు మ్యాపింగ్ త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం జరిగేలా కృషి చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు శిక్షణ అందించాలని, బూత్ స్థాయి ఏజెంట్లకు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు శిక్షణ సంబంధిత మెటీరియల్ అందజేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల పోస్టులు ఖాళీగా ఉండకుండా చూసుకోవాలని, ఎక్కడైనా ఖాళీలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారులను నియమించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమ సంబంధిత సిబ్బందికి శిక్షణ అందించడం జరిగిందని, జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బూత్ స్థాయి ఏజెంట్ల నియామకంపై సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ఇప్పటి వరకు 63 శాతం మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని, పోలింగ్ కేంద్రాల వారీగా కనీసము 50 శాతము మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సరిగా పనిచేయని బూత్ స్థాయి అధికారులను తొలగించడం జరిగిందని, వారి స్థానంలో కొత్త వారిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ఉమ్మడి ఖమ్మం జిల్లాల పరిధిలోని గిరిజన ప్రాంత నిరుద్యోగ యువతకు గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో నైపుణ్య అభివృద్ధి శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టబడిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.**

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 4 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**



భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారి సమన్వయం, కేరళ రాష్ట్రంలోని కొచ్చినందుగల నైపుణ్య శిక్షణ అభివృద్ధి సంస్థలో మే 2026 లో ప్రారంభమయ్యే తదుపరి బ్యాచ్ కోసం తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన యువతకు 25 సీట్లు కేటాయించబడినవని, దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్హులైన గిరిజన నిరుద్యోగ యువతీ యువకుల నుండి దరఖాస్తులు కోరడం జరుగుతుందని, ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను పూర్తిచేసి ఈ నెల 10వ తేదీ లోపు సమర్పించాలని ఆయన అన్నారు.

కోర్సుల వివరాలు:-ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్ (ఆయిల్ ఛ గ్యాస్), ఇండస్ట్రియల్ వెల్డర్ (ఆయిల్ ఛ గ్యాస్), ప్రాసెస్ ఇన్స్ట్రుమెంటేషన్ టెక్నీషియన్, పీట్టర్ ప్యాబ్రికేషన్, టెక్నీషియన్ ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ కోర్సులు 6 నెలల వ్యవధిలో రెసిడెన్షియల్ శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు.

ఈ శిక్షణకు టెక్నికల్ డిప్లొమా పూర్తి చేసిన వారు లేదా ఫైనల్ ఇయర్ విద్యార్థులు మరియు ఐటిఐ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వయస్సు 25 సంవత్సరాలు ఉండాలని (గిరిజన అభ్యర్థులకు రెండు సంవత్సరాల సడలింపు ఉంటుందని) వీరికి ఉచిత వసతి ఛ భోజనం, లెర్నింగ్ మెటీరియల్స్, యూనిఫాం మరియు సేఫ్టీ షూస్, శిక్షణ అనంతరం చీజఱజు ద్వారా సర్టిఫికెట్ ప్రధానం చేసి ఉపాధి అవకాశాలు కల్పించబడునని అన్నారు.

గిరిజన యువత (స్త్రీ మరియు పురుషులు) ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆయన కోరుతూ ఆన్లైన్ లింక్ http: dsapponline.com/sds/form/register.php ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# సిగరెట్ ఊదేస్తున్నారు..

- సిగరెట్లకు బానిసవుతున్న విద్యార్థులు, యువత వాడవాడలా స్మోకింగ్ జోన్లు..
- పేరుకే కోప్టా చట్టం అమలు మాత్రం శూన్యం...
- విద్యా సంస్థలకు దగ్గరలో సిగరెట్ల అమ్మకాలు...
- పెరుగుతున్న ఊపిరితిత్తుల క్యాన్సర్లు ఆస్పత్రుల పాలవుతున్న యువత...
- ఆందోళనలో విద్యార్థుల, యువత తల్లిదండ్రులు..
- అధికారులు అరికట్టాలని విజ్ఞప్తి....

**మెదక్ జిల్లా, ప్రతినిధి ఏప్రిల్ 04( జన సముద్రం న్యూస్):-**

సిగరెట్ తాగడం వల్ల అనారోగ్యబారిన పడతామని ఆరోగ్యనిపుణులు చెబుతున్నా కొందరు వ్యక్తులు దాని వ్యసనాన్ని మానుకోలేకపోతున్నారు. అయితే ఈ మధ్యకాలంలో విద్యార్థులు సైతం సిగరెట్ కు అలవాటు పడడం ఒకింత ఆందోళన వ్యక్తమవుతుంది. మెదక్ జిల్లా వివిధ మండల పరిధిలో గల్లీలో, పబ్లిక్ ప్లేసుల్లో సిగరెట్ అమ్మకాల పక్కనే స్మోకింగ్ జోన్లు ఉన్నాయి. వాడవాడలా ఏర్పడుతున్న అనధికారిక స్మోకింగ్ జోన్లు ఇప్పుడు యువత భవిష్యత్ ను ఛిద్రం చేస్తున్నాయి. స్కూళ్లు, కాలేజీలు, కోచింగ్ సెంటర్లు, ఆటో స్టాండ్లు, చిన్న కాఫీ



షాపుల దగ్గర విద్యార్థులు, యువకులు గుంపులుగా నిలబడి సిగరెట్ తాగడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. కోప్టా చట్టం ప్రకారం స్కూల్ కు 100 మీటర్ల దూరంలో టొబాకో అమ్మకం నిషేధం. మైనర్లకు సిగరెట్ అమ్మడం నేరం అన్న విషయాలపై అధికారులు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని నిపుణులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

మెదక్ జిల్లా వివిధ మండలాల్లో పాఠశాలలో ఏ బడి, గుడి, కాలేజీ, గల్లీలో, పబ్లిక్ ప్లేసుల్లో సిగరెట్ అమ్మకాలు, పక్కనే స్మోకింగ్ జోన్లు ఉన్నాయి. వాడవాడలా ఏర్పడుతున్న అనధికారిక స్మోకింగ్ జోన్లు ఇప్పుడు యువత భవిష్యత్ ను ఛిద్రం చేస్తున్నాయి. స్కూళ్లు, కాలేజీలు, కోచింగ్ సెంటర్లు, ఆటో స్టాండ్లు, చిన్న కాఫీ షాపుల దగ్గర విద్యార్థులు, యువకులు గుంపులుగా నిలబడి, ఛాయ్ బంకులలో ఒకే దగ్గర కూర్చుని సిగరెట్ తాగడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. పెద్దలు హెచ్చరించినా వినడం లేదు. సంబంధిత శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేయకపోవడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా దిగజారింది. సిగరెట్ తాగడం వల్ల విద్యార్థి దశలోనే ఆరోగ్యం క్షీణించి ఏమి చేయలేని స్థితిలోకి వెళు తున్నారు.

### -విద్యార్థుల్లో పెరుగుతున్న ధూమపానం..

18 ఏళ్లు దాటిన యువకుల్లోనే ఎక్కువగా కనిపించిన సిగరెట్ అలవాటు ఇప్పుడు 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు స్టైల్ గా సినిమా హీరో లాగ రోడ్ల వెంబడి తాగడం ఈ మధ్య ఫ్యాషన్ గా మారింది. టీ దుకాణాలలో, గల్లీ కొట్టులలో ఒక్కో సిగరెట్ పీస్ గా అమ్మడంతో ఫ్రెండ్ తో ట్రై చేద్దాం అనే భావన ఇలా చిన్న చిన్న కారణాలే పెద్ద ప్రమాదంగా మారుతున్నాయి. సిగరెట్ తాగుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థుల జీవితాలు నాశనమవుతున్నాయి. ఒకవైపు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నా, దీనిపై పట్టించుకునే అధికారులెవరూ కనిపించడం లేదు.

### - పెరుగుతున్న క్యాన్సర్ కేసులు..

వేగంగా రోజుకు 4, 5 సిగరెట్లు తాగేవారిలో 10 ఏళ్లకు పైగా అలవాటు కొనసాగిన వారిలో లంగ్ క్యాన్సర్ తో పాటు, ' త్రోట్ క్యాన్సర్, హార్ట్ సమస్యలు పెరుగుతున్నాయని వైద్యులు తెలుపుతున్నారు. ప్రభుత్వాసుపత్రులకు సైతం స్మోకింగ్ వల్ల వచ్చే కేసులు గత కొన్నేళ్లలో రెట్టింపయ్యాయని, చిన్న పిల్లలు పొగతాగడాన్ని అడ్డుకోకుంటే వారి భవిష్యత్ నాశనం అవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ధూమపానం చేసే వ్యక్తికి మాత్రమే కాకుండా అతని పక్కనున్న వారికి కూడా అనారోగ్యం క్యాన్సర్ బారిన పడే ప్రమాదం వెంటాడుతుంది. పిల్లల్లో ఆస్తమా, దగ్గు, ఊపిరితిత్తుల సమస్యలు పెరిగిపోవడానికి ఇదీ ప్రధాన కారణమని ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

### - అధికారులు ఏం చేస్తున్నారు...

పట్టణాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పే కోప్ట చట్టం పేరుకే ఉంది. సిగరెట్ అమ్మకానికి లైసెన్స్ లేదు. విద్యా సంస్థలకు 100 మీటర్ల దూరంలో టొబాకో అమ్మకం నిషేధం. మైనర్లకు సిగరెట్ అమ్మడం నేరం అన్న విషయాలపై అధికారులు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని పలువురు విద్యార్థుల తల్లితండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..

# అశ్వాపురం అటవీ ప్రాంతంలో వన్యప్రాణులకు నీటి కొరత...

- దాహంతో అల్లాడుతున్న మూగజీవాలు...
- సాసర్ పీట్లు నిర్లక్ష్యం -- ఫారెస్ట్ అధికారులపై విమర్శలు
- గ్రామాల్లోకి దిగుతున్న వన్య జీవాలు -- ప్రజల్లో భయాందోళనలు.
- తక్షణ చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికుల డిమాండ్.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వాపురం రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో వేసవి కారణంగా వన్యప్రాణులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ముఖ్యంగా , అడవి పందులు, నెమళ్లు, నక్కలు, జింకలు, దుప్పులు, అనేక రకాల వన్య జీవులు పక్షులు వంటి అనేక జాతులు దాహంతో అలమటిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సాసర్ పీట్లు (నీటి నిల్వ పాత్రలు) పగిలిపోవడం, వాటిలో నీరు




లేకపోవడం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వంటి కారణాల వల్ల మూగజీవాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఫలితంగా అవి నీటి కోసం అడవిని విడిచి రహదారుల వెంట, గ్రామాల వైపు ప్రయాణిస్తున్నాయి. ఈ క్రమంలో వాటి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోంది." గ్రామాల్లోకి కోతుల దాడులు – – ప్రజల్లో భయం"ఆహారం, నీరు దొరక్క వన్య జీవులు, గ్రామాల్లోకి చొరబడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వృద్ధులు, చిన్నపిల్లలపై దాడులు జరుగుతున్నట్లు సమాచారం. ఇది ప్రజల ఆరోగ్యానికి, భద్రతకు ప్రమాదంగా మారుతోంది." అటవీ శాఖ నిర్లక్ష్యంపై విమర్శలు"వేసవికాలంలో ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పర్యావరణ ప్రేమికులు మండిపడుతున్నారు.అటవీ ప్రాంతాల్లో నీటి వనరులు, ఆహార వనరులు ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు."ప్రజల డిమాండ్లు"అటవీ ప్రాంతాల్లో సాసర్ పీట్లు మరమ్మతు చేసి నీటితో నింపాలి.క్రమం తప్పకుండా నీటి సరఫరా పర్యవేక్షణ చేయాలి.వన్యప్రాణులకు ఆహారం అందేలా ఫలసాయన మొక్కలు నాటాలి.నీటి నిల్వ కోసం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి.కోతుల గ్రామాల్లోకి రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలి. ఎవరో దయార్థులు రహదారి వెంబడి వేసే ఆహారానికి ఎదురు చూడకుండా వన్యజీవుల ఆహారం, దాహం తీర్చేందుకు ఏర్పాట్లు చేయాలి.మాటలేని మూగజీవాలు దాహం, ఆకలితో ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో ఫారెస్ట్ శాఖ తక్షణమే స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు, పర్యావరణ ప్రేమికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి చర్యలు తీసుకోకపోతే వన్యప్రాణుల సంఖ్య తీవ్రంగా తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఫల సాయం అందించే ఫ్రూట్ బెర్రీ మొక్కలను విరివిగా ముమ్మరంగా నర్సరీలో పెంచి వచ్చే వర్షాకాలంలో అత్యధికంగా నాటినట్లయితే భవిష్య త్తులో మన్యజీవులు జనావాసాలకు రాకుండా అడవిలో దొరికే ఫల సహాయం పై ఆధారపడి జీవించే అవకాశం ఉంటుందని అదేవిధంగా అడవికి సమీప గ్రామాల్లో ఉన్న ప్రజలను వన్యప్రాణుల నుంచి రక్షించడంతోపాటు ఫల సాయం అడవిలో విరివిగా దొరకడంతో వన్యప్రాణుల ఆకలి తీర్చవచ్చని పర్యావరణ ప్రేమికులు సూచిస్తున్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి,

- విద్యాసంస్థలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి,
- గంజాయి సాగు చేస్తే రైతు పథకాలు రద్దు,
- మాదక ద్రవ్యాల నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి :: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 4**

మహబూబాబాద్ జిల్లా లో

మాదక ద్రవ్యాల నియంత్రణకు క్షేత్రస్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.



శనివారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారుల తో కలిసి జిల్లాస్థాయి నార్కో సమన్వయ సమావేశం నిర్వహించారు.జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్య లు, మాదకద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదకద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన పనులు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలు చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన వాల్‌పోస్టర్‌లు, హ్యాండ్‌బుక్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడైనా గంజాయి సాగు జరుగుతుందో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు ముగిసిన సందర్భంలో పరిసరాల్లో ఉన్న పాన్‌షాప్ వంటి వాటిపై నిఘా పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా బహిరంగంగా మద్యం సేవించకుండా చూడాలన్నారు. ప్రతి మండలంలో తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్, మండల వ్యవసాయ అధికారి, వైద్యాధికారులు పంచాయతీ కార్యదర్శు లతో సమావేశం నిర్వహించి డ్రగ్స్ నియంత్రణ ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో ఉన్న సినిమా థియేటర్ల పరిసరాలను రాత్రి సమ యాల్లో తనిఖీలు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న బార్ లు, వైన్‌షాప్‌లు, ప్రభుత్వ నిర్దేశిత సమయపాలన పాటించేలా చూడా లన్నారు. బార్ నిర్వహాకులతో వాట్సాప్ గ్రూప్ తయారుచేసి ప్రతిరోజు ఎప్పుడు మూసివేస్తున్నారో సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్ ని యంత్రణపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను వివరించే వీడియోలు, పోస్టర్‌లు ప్రదర్శించాలని, అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ పరీక్షల నిర్వహణకు అవసరమైన యూరిన్ కిట్‌లను పోలీస్‌లు, ఎక్సైజ్ శాఖ అధికారుల వద్ద అందుబా టులో ఉంచాలని డీఎంహెచ్‌వోకు సూచించారు. రైస్‌మిల్లులు, ఇటుక బట్టీల వద్ద కార్మిక అధికారి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.జిల్లావ్యాప్తంగా ఉన్న ఎస్సీ , ఎస్టి బీసీ మైనార్టీ, సంక్షేమ వసతి గృహాలు పాఠశాలలలో ప్రత్యేక నిఘా పెట్టి అవగాహన ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, జూనియర్ కళాశాలలో విద్యార్థుల యొక్క మానసిక ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని,జిల్లాలోని రైతులు రహస్యంగా ఏమైనా గంజాయిని సాగు చేస్తే వారికి లభించే రైతు భరోసా, రైతుబంధు, రైతు బీమా తదితర పథకాలను రద్దు చేస్తామని హెచ్చరించారు,మాదకద్రవ్యాల నిరోధక విభాగం జిల్లాలో పూర్తిస్థాయిలో పనిచేయాలని అందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు, డిఅడెక్షన్ సెంటర్ ఏర్పాటు కోసం స్థలం పరిశీలన సేకరణ చేయాలని సూచించారు,జిల్లాలోని అన్ని మండలాలు గ్రామాలలో ఉన్నటువంటి మెడికల్ షాపులలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు,ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు మహబూబాబాద్, తొర్రూరు కృష్ణవేణి, జడ్పీ సీఈవో పురుషోత్తం, గణేష్, డీఎస్పీ తిరుపతిరావు, ఎక్సైస్ సూపర్డెంట్ కిరణ్ కుమార్, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమారాణి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఇంటర్మీడియట్ అధికారి మదర్, ట్రైబల్, ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అధికారులు దేశీ రామ్ నాయక్, శ్రీనివాస్, శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ పర్యటన,





**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 4:**

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో శనివారం రోజున సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీ కిరణ్ రాజ్ కుమార్ పర్యటించారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ పర్యటనకు విచ్చేసిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ కు, ఈడి. సిహెచ్ చిరంజీవి, జిఎం ఎం. నరసింహారావు పూల మొక్క అందించి స్వాగతం పలికారు, సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ పవర్ ప్లాంట్ పర్యటనలో భాగంగా, డిస్పెన్సరీలో రోగులకు, అందిస్తున్న వైద్య విధానాలు, వైద్య సదుపాయాలను గురించి, వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీ కిరణ్ రాజ్ కుమార్, మాట్లాడుతూ జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లోని డిస్పెన్సరీలో క్యాజువాలిటీ లేదని, దానిని త్వరలో ఏర్పాటు చేస్తామని, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లోని సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులకు నిర్ణిత సమయానికి చేసే పిరి యాడికల్ మెడికల్ ఏక్ష మి నేషన్, వంటి వైద్య పరీక్షలను ఏరియా హాస్పిటల్ లో కాకుండా, ఇక్కడే నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో జిఎం (పి సి ఎస్) ఎం. మదన్మోహన్, డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు, డీజీఎం పంతుల, డిప్యూటీ సీఎంవో రమేష్ బాబు, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ జానకి, వెంకటయ్య, పాల్గొన్నారు

# నేత్ర పర్వంగా రథోత్సవం





- రథోత్సవం పై కొలువుదీరిన సీతారాముడు

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04**

భక్తులతో నిండిపోయిన గంభీరావుపేటస్వామి వారిని దర్శించుకున్న పలువురు సర్పంచులురాజకీయ నాయకులురాజన్న సిరిసిల్ల జిల్లా మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగుతున్నాయి. శనివారం రోజు స్వామివారి ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి రథోత్సవం కన్నుల పండగ సితార బజార్ వీధుల గుండా నిర్వహించారు.భాజా భజంత్రీ లు మంగళ వాయిద్యాలు భక్తుల, రామనామ స్మరణతతో స్వామి వారిని ఊరేగింపులు జరుగుతున్నాయి, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పలువురు సర్పంచులతో పాటు, తెలంగాణ జాగృతి నాయకుడు కూర సురేష్, తోపాటు రాధాకృష్ణ శర్మ,తో వివిధ పార్టీల మండల అధ్యక్షులు, దర్శించుకుని స్వామివారి ఆశీర్వాదం పొందారు అనంతరం మహిళలు మంగళ హారతులతో పెద్ద ఎత్తున స్వామివారికి స్వాగతం పలికారు, ఆలయ చైర్మన్ మల్లు గారి నర్సయ్య సార్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవంనికి చుట్టుపక్కల నుండి కాకుండా వివిధ జిల్లాల నుండి హాజరయ్యే భక్తజనానికి అన్ని విధాల ఏర్పాటు చేశామని, ప్రజలందరూ స్వామివారిని దర్శించుకుని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు, అంతేకాకుండా రథోత్సవం సందర్భంగా భక్తకోటికి మజ్జిగ ప్యాకెట్లను దేవదాస్ గౌడ్ పంపిణీ చేశా రు త్రాగునీరు, పులిహోర దాతలుగా నిలిచిన, యువసేన యూత్, వారందరికీ స్వామి వారి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు, ఈ బ్రహ్మోత్సవాలకు సహకరించిన ఆలయ కమిటీ, ప్రజలకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు, ఆ శ్రీరాముని ఆశీస్సులు ప్రతి భక్తులకు ఉంటాయని తెలిపారు

# కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండడం మన దౌర్భాగ్యం...జగిత్యాల మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత

**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (ఏప్రిల్ 4)**



జగిత్యాల లోని తెలంగాణ భవన్లో జెడ్పీ మాజీ చైర్పర్సన్ దావ వసంత విలేకరుల సమావేశం మాట్లాడుతూ..వార్డు సభలు గ్రామసభల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుంది..ప్రజలను మభ్య పెట్టేందుకు మాత్రమే రేవంత్ రెడ్డి వార్డు సభలు, గ్రామసభలు పెడుతున్నారు..రెండు సంవత్సరాల కాలంలోనే ప్రజలలో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది..మా పార్టీ సర్పంచులు, కౌన్సిలర్లు కూడా వార్డు సభలు, గ్రామ సభలకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు..ప్రభుత్వ పాలన పారదర్శకంగా, ఆదర్శంగా ఉండాలి., కానీ ఈ ప్రభుత్వ పాలన దిక్కుమాలిన విధంగా ఉంది..కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు తెలంగాణ ద్రోహి ముఖ్యమంత్రిగా ఉండడం మన దౌర్భాగ్యం..ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఎంతవరకు అమలయ్యాయని చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం పై మరియు ప్రభుత్వ అధికారులపై ఉంది..బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడు కూడా ప్రజలకు అండగా ఉంటుంది అన్నారు., ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పండిత్ దిన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహా బియాన్ 2026 కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చయ్య యాదవ్..

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 04( జనసముద్రం న్యూస్):-**



మెదక్ జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గం కొల్చారం మండల స్థాయిల్లో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్-2026 కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేష్ యాదవ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గోడ రాజేందర్ ,జనగామ ప్రబారి నంద రెడ్డి కొల్చారం మండలం బిజెపి అధ్యక్షులు హరీష్ పోతంశెట్టిపల్లి సర్పంచ్ దయాకర్ గౌడ్ కిష్టాపూర్ సర్పంచ్ యేసయ్య సీనియర్ నాయకులు శేఖర్ బిజెపి మండల కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేష్ యాదవ్ గోడ రాజేందర్ నందా రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ విస్తృతంగా నిర్వహిస్తోంది. నూతన కమిటీలకు, కార్యకర్తలకు సిద్ధాంతపరమైన శిక్షణ, సంస్థాగత బలోపేతం చేయాలని. అంత్యోదయ స్ఫూర్తిపై ఈ కార్యక్రమాల్లో మార్గనిర్దేశంని వారు చెప్పడం జరిగింది..ఈ కార్యక్రమంలో మండల స్థాయి బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలి

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 4**

మహాబూబాబాద్ పట్టణ పరిధిలో న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం హాజరైన వివిధ శాఖల ఉద్యోగస్తులు ఉపాధ్యాయులులినిమ్మకు నీరెత్తని ప్రభుత్వం రోడ్ల పాలు అవుతున్న ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలు ప్రభుత్వశీ ఇవ్వాల్సిన కరువు బత్యం డి.ఏ బకాయలు మరియు పిఆర్సి ఉసేత్తకుండా వ్యవహరించడం ఉద్యోగుల పట్ల శాపంగా మారింది ఎక్కడో జరిగే యుద్ధానికి ప్రస్తుతం సిపిఎస్ ఉద్యోగస్తులు బలి అవుతున్నారు ప్రతి ఉద్యోగి యొక్క ఎన్ పీ ఎస్ ఖాతా నుండి షేర్ మార్కెట్లో ఉద్యోగుల జీవితాలతో జూదం ఆడుతున్న ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ప్రభుత్వం ఇప్పటివరకు పాత పెన్షన్ సాధన గురించి మాట్లాడకపోవడం శోచనీయం డి ఏ బకాయాలు సిపిఎస్ ఉద్యోగులకు ఏకకాలంలో చెల్లించాలని ఇప్పటివరకు వాయిదాల పద్ధతిలో చెల్లించే నగదు ఇప్పటివరకు ఉద్యోగస్తుల ఖాతాలో జమ కాకపోవడం మరియు రావాల్సిన డి.ఏలు ఇవ్వకుండా ఉండడం ప్రభుత్వ సావితి తల్లి ప్రేమ అర్థంకాని పరిస్థితిలో ఉద్యోగుల జీవితాలు రోడ్డున పడి కొన్ని అత్యవసర శాఖలు రాత్రింబవళ్లు సెలవు దినాలలో కూడా పనిచేస్తూ వారి హక్కుల కోసం పోరాటం చేస్తుంటే ప్రభుత్వం ఒకపక్క వారి రాజకీయాల లబ్ధికోసం అన్ని విధాల పథకాలను బందులు ఇస్తూ మా ఉద్యోగస్తులకు ఉరితాడు బిగిస్తుందని ఈ నిరసన కార్యక్రమము మహబూబాబాద్ జిల్లా న్యాయ శాఖ నుండి పురుడు పోసుకుంది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని న్యాయశాఖలో జరుగుతుందని తదుపరి కార్యాచరణ రాష్ట్ర న్యాయశాఖ ఉద్యోగస్తులు వివిధ జిల్లాలో నిరాహార దీక్షలు , ఆమరణ



నిరాహార దీక్షలు మరియు చేయబోయే ప్రతి చర్యకు ప్రభుత్వం బాధ్యత వహించవలసి వస్తుందని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమము టి ఎస్ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర కార్యదర్శి ముబిన్ అహ్మద్ అధ్యక్షతన న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడ పోలేపల్లి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగ ఉపాధ్యాయులు హాజరై పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టడం జరిగినది ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మున్సిపల్ ,కలెక్టరేట్, వివిధ శాఖల ఉద్యోగస్తులు హాజరైనారు రెవెన్యూ శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఫిరోజ్ సిపిఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నాగముని ,,టి ఆర్ టిఎఫ్ గౌరవ అధ్యక్షులు ఆవునూరి రవి, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ వివిండి రఫీక్ జిల్లా కోశాధికారి కొప్పుల నాగరాజు, ,బయ్యారం జిల్లా సిపిఎస్ అధ్యక్షులు రవీందర్ ఉద్యోగస్తులు మరియు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మామిడాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి సిద్ధార్థ సీనియర్ న్యాయవాదులు వివిధ శాఖల ఉద్యోగస్తులు ఉద్యోగ సంఘ నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఈ నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపినారు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లుతెర్చుకొని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి డి ఏ బకాయిలు పిఆర్సి తో పాటు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలుపరచి ఉద్యోగస్తులను ఆదుకోవాలి లేనిపక్షంలో ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున తదుపరి కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల బాధితులు బి రామ్జి నాయక్ యుటిఎఫ్ బాధ్యులు హరి టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి రమేష్, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు న్యాయశాఖ ఉద్యోగులు మున్సిపల్ శాఖ సెంట్రల్ ఫారం సెక్రటరీ సింగు రమేష్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## సమస్త మానవాళి పాప మూలకోసమే ఏసుక్రీస్తు శిలువ మరణం. రైట్, రేవ, శాంతయ్య.

**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4( జన సముద్రం న్యూస్):-**


సమస్త మానవాళి కోసం నిందా రహితుడైన ప్రభువైన ఏసుక్రీస్తు సిలువ మరణాన్ని పొందిన విషయం ప్రపంచ మానవజాతికి సమర్పించినట్లు ఆయన తెలిపారు . పరిశుద్ధాత్మ వలన వడ్రంగి కులమునకు చెందిన కన్య మరియ గర్భమున ధరింపబడి పొంతిపిలాతు కాలమున శిలువ వేయబడి పాతి పెట్టబడిన దానాన్ని శుభశుక్రవారం ఆరాధన ప్లీజ్ యొక్క మరణ చాయాలను గుర్తు చేయడం జరుగుతుంది ఇందులో భాగంగా ప్రతి ఏటా నిర్వహించే రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని మెదక్ మహాదేవాలయము ఆధ్వర్యంలో శనివారం నాడు ఉదయం కులమతాలకు అతీతంగా భారీ సంఖ్యలో ప్రజలు తల్లి రావడం ఇందుకు నిదర్శనం అని ఆయన వెల్లడించారు రన్ ఫర్ జిజెస్ కార్యక్రమం మెదక్ మహాదేవ ఆలయం నుండి చేగుంట నర్సాపూర్ చౌరస్తా వరకు భారీ ఎత్తున బైకు ర్యాలీ పాదయాత్ర నిర్వహించడం జరిగింది . దీనికోసం మెదక్ ప్రాంతీయ మహా దేవాలయాల నుండి యువతులు మత గురువులు. చిన్నా పెద్ద వయసు తేడా లేకుండా పాల్గొనడంతో మెదక్ పట్టణమంతా రన్ ఫర్ జీసస్ కార్యక్రమంతో ఏసుక్రీస్తు చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ మెదక్ పట్టణంలో చిన్నపిల్లలు మొదలుకొని వృద్ధుల వరకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ పాదయాత్ర తో పాటు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం కుల



మతాలకతీతమైన ఏసుక్రీస్తు యొక్క మానవ నియమ నిబంధనలను గుర్తుచేస్తూ ఆ పాటల మధ్య రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించారు ఇట్టి కార్య క్రమంలో జైపాల్ మహాదేవాలయ మత గురువులు రైట్, రేవ, శాంతయ్య. తో పాటు, డేవిడ్ రిచెడ్ జయపాల్, శ్రీనివాస్ వరిగుంతం సంఘ కాపరి డీకం ఇన్ రాజయ్య కోనాపురం ఇన్చార్జ్ అయ్యగారు ప్రభాకర్. మెదక్ కేతరల్ సంఘ నాయకులు గంట సంపత్ కుమార్, మాణిక్యం, జాయ్, సునీల్. సంజీవరావు. మెదక్ దేవాలయం పరిధిలోని కొంగల్ గన్ పూర్ ఎస్టేట్ వరిగుంతం గ్రామం దేవులపల్లి గ్రామం మెదక్ సెంట్రల్ ప్లాస్టిక్ గ్రామాల డి సి డి సి సి నాయకులతో పాటు ఇండిపెండెంట్ సహవాసపు నాయకులు అయ్యగార్లు ఎన్ సంజీవరావు ప్రవీణ్ యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ పహారా మధ్య రన్ ఫర్ జీజస్ కార్యక్రమం విజయవంతం.

మెదక్ మహాదేవాలయ ప్రాంగణం నుండి శనివారం




ఉదయం 6 గంటల నుండి ప్రారంభమైన రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి మెదక్ జిల్లా ఎస్పీ ఆదేశానుసారం డీఎస్పీ నేతృత్వంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు.

# పినపాక మండలంలో మద్యం సిండికేట్ మాఫియా దందా...

- **బెల్ట్ షాపుల విస్తృతి -- గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది, ప్రజల్లో ఆందోళన**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

పినపాక మండలంలో మద్యం సిండికేట్ మాఫియా ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అందుబాటులో ఉండటంతో ప్రజలు అధికంగా మద్యానికి అలవాటు పడుతూ, ఆరోగ్యాన్ని పణంగా పెట్టుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. స్థానికుల ఆరోపణల ప్రకారం, కొంతమంది వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి మద్యం బాటిళ్లపై రూ.20 నుంచి రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తూ సామాన్య మందుబాబులపై ఆర్థిక భారం మోపుతున్నారు. వైన్ షాపుల్లో సరిపడా బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో




బ్లాక్ మార్కెట్, బెల్ట్ షాపుల విస్తృతి పెరిగిందని తెలుస్తోంది.గ్రామాల్లో బడి, గుడి అనే తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కడ బెల్ట్ షాపులు వెలిసిపోవడం వల్ల పరిస్థితి మరింత విషమంగా మారింది. చిన్నపిల్లల్లో కూడా మద్యం అలవాటు పెరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇది గ్రామీణ సమాజంలో విషబీజాల్లా వ్యాపిస్తోందని ప్రజలు అంటున్నారు.మద్యం అధికంగా లభించడం వల్ల కుటుంబాల్లో కలహాలు, గొడవలు పెరిగి అనేక కుటుంబాలు చీలిపోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. మద్యం సేవనంతో ఆరోగ్య సమస్యలు పెరిగి, కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయి.

ఇదిలా ఉండగా, ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బెల్ట్ షాపులను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితి పోలీసులకు కూడా శాంతిభద్రతల పరిరక్షణలో సవాల్‌గా మారిందని తెలుస్తోంది.ఈ నేపథ్యంలో పినపాక మండల వ్యాప్తంగా అనధికారికంగా నడుస్తున్న వందలాది బెల్ట్ షాపులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మద్యం సిండికేట్‌ను పూర్తిగా అరికట్టి, వైన్ షాపుల్లో అన్ని రకాల బ్రాండ్లు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.మద్యం మాఫియా దందాపై ఉన్నతాధికారులు దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో మద్యం విక్రయాలను నియంత్రించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మొక్కజొన్న రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలి,

- **జిల్లాలో 1, లక్ష 30 వేల ఎకరాలలో మొక్క జొన్న పంట సాగు,**
- **జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 4,**

మహబూబాబాద్ జిల్లా లోని మొక్కజొన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్దతు ధర కల్పిస్తూ కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు, మహబూబాబాద్ పట్టణం ఇల్లందు రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా రైతులు, మార్కెటింగ్, వ్యవసాయ, సంబంధిత అధికారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు, జిల్లాలో ఈ సంవత్సరం 1లక్ష 30 వేల ఎకరాలలో మొక్కజొన్న సాగు జరిగిందని, సుమారు లక్ష ఎకరాల మొక్కలు కొనుగోలుకు వస్తున్నాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్లో అన్ని వసతులు సౌకర్యాలు కల్పిస్తూ వచ్చిన మొక్కజొన్నలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు చేయాలని, మద్దతు ధర 2400/- చెల్లించాలని రైతుల



వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి ఈ నామ్ విధానం ద్వారా కొనుగోలు చేయాలన్నారు, పెసర్లు, మినుములు, వేరుశనగ, తదితర పంటల వైపు రైతులకు అవగాహన కల్పించాలని ఈ పంటల ద్వారా ప్రస్తుతం మార్కెట్లో అధిక ధరలు పలుకుతున్నందున రైతులు లాభాలలో ఉంటారని అన్నారు, అందుకు సంబంధిత శాఖల అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు,మార్కెట్లో అవసరాలకు అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవడం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మార్కెట్లో అంతర్గత సౌకర్యాలను అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు, కలెక్టర్ వెంట



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, వైస్ చైర్మన్ మదన్ గోపాల్ లోయ, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ సుజన్ బాబు, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, ఏ డి ఏ శ్రీనివాసరావు, మార్కెటింగ్ శాఖ డిఎం వెంకటేశ్వర్లు, ఏఓ తిరుపతిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన గంగారం సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాము

**మహబూబాబాద్ జిల్లా**

**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం ఏప్రిల్ 4.**

గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సిఐ వినయ్ కుమార్ ని గంగారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జెజ్జరి రాము ఆధ్వర్యంలో గూడూరు పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి భేటీ అయ్యారు. అనంతరం శాలువాతో సన్మానించి పూలబోకి అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చల లక్ష్మణరావు కోడిశలమిట్ట సర్పంచు.ఈసం సురేష్ మడగూడ సర్పంచ్.తాటి కృష్ణారావు తిరుమలగండి సర్పంచ్.పూనేమ్ సందీప్ దుబ్బగూడెం సర్పంచ్.మేడ




సారయ్య మర్రిగూడెం సర్పంచ్ ఇర్పా రఘుపతి చింతగూడెం సర్పంచ్. గుంట రామారావు కోమట్ల గూడెం సర్పంచ్. బానోతు తార జంగాలపల్లి సర్పంచ్.ముడిగ వీరభద్ర పోతయ్య బావుర్గొండ సర్పంచ్.లు పాల్గొనడం జరిగింది.

# శ్రీరాంయాదవ్‌పై అధిష్ఠానం నమ్మకం: జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు

**మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 04:**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా మిర్జాలగూడ చిన్మయమార్గ్‌కు చెందిన జంగాల శ్రీరాంయాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ గురువారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా జంగాల శ్రీరాంయాదవ్ మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కృషి చేస్తానని తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి అహర్నిశలు శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు.




# గజ్వేల్ కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి కి తీవ్రంగా మండిపడ్డ జిల్లా బి.ఆర్.ఎస్ లీడర్ భద్రాచల నియోజకవర్గ మాజీ ఇంచార్జీ మానె. రామకృష్ణ.

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 4 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

దాడులతో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అపహాస్యం చేస్తుందనిగజ్వేల్ లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన కాంగ్రెస్ గూండాల దాడిని జిల్లా బీ.ఆర్ .ఎస్ నేత మా నె. రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన అధికార పార్టీ నేతలు రాజకీయ స్వార్థప్రయోజనాల కోసం దాడులు చేయడం సరికాదన్నారు. ఈ తరహా దాడులు, విధ్వంసాలతో ప్రజలను ప్రతిపక్ష పార్టీలని భయభ్రాంతులకు గురిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. భయపెట్టి



దాడులు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర అని మానె. రామకృష్ణ ఆరోపించారు.

# పార్టీ కార్యకర్త ఎవరిని మీరు ఊరి పొలి మేర దాటనివ్వలేదు

**జిల్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డిపై విమర్శల బాణాలు మొదలు పెట్టారు**



**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం( ఏప్రిల్ 4)**

రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా అవ్వకముందు కాంగ్రెస్ పార్టీ వెంటిలేటర్ పై ఉంది.. దాన్ని రేవంత్ రెడ్డి బ్రతికించాడు..నాలుగు దశాబ్దాలుగా నేను మీ వెంటే ఉన్నా. పార్టీ ఎన్నడు మిమ్మల్ని ఇబ్బంది పెట్టలేదు..గౌరవంగానే చూసింది..మీరు ఏ కార్యకర్తను కూడా ధరూరు దాటినివ్వలేదు..గత 20 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీని విమర్శించిన మీరు ఈరోజు కాలేశ్వరం లేకపోతే తెలంగాణ నే లేదు అనే విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమా..?నెల రోజులలోనే బి ఆర్ ఎస్ పై మీకెందుకు ఇంత ప్రేమ వచ్చింది..!రేవంత్ ప్రభుత్వం ఎందుకు దిగిపోవాలి.. సంక్షేమ పథకాలు అమలు చేసినందుకా..?మీకు మంత్రి పదవి ఇచ్చి ఉంటే మీరు పార్టీకి రాజీనామా చేసేవారు కాదు కదా..? మీరే ప్రశ్నించారు మంత్రి పదవి నాకు ఎందుకు ఇవ్వలేదు అని..?మీ అనుచరులు డిసిసి అధ్యక్షుడు 20 లక్షలకు కౌన్సిలర్ టికెట్ అమ్ముకున్నాడు అని విమర్శిస్తే మీరు ఎందుకు వారించలేదు..?నాలుగు దశాబ్దాలుగా నా నిబద్ధత మీకు తెలియదా..?ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీతో మీరు కలిసి పని చేయాలని కోరుతున్నాం..ఈనాటి సమావేశంలో మున్సిపల్ చేర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి గిరి నాగభూషణం, మార్కెట్ చేర్మన్ నారాయణ రెడ్డి, ఎన్నారై సెల్ కన్వీనర్ చాంద్ పాషా, మైనారిటీ జిల్లా అధ్యక్షులు మన్సూర్ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐజేయూ నాయకుడు శ్రీనివాసరావును పరామర్శించిన ఎమ్మెల్యే జూలకంటి

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 04**



ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న ఆంధ్రజ్యోతి రిపోర్టర్, ఐజేయూ సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావును మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం పరామర్శించారు.

వారం రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాసరావు కాలికి తీవ్ర గాయాలైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శ్రీనివాసరావు నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్న జూలకంటి, శ్రీనివాసరావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

బాధితునికి అవసరమైన వైద్య సహాయం విషయంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాచర్ల పట్టణ జర్నలిస్టులు మరియు ఇతర ముఖ్య నేతలు ఉన్నారు.

పాత్రికేయుల సంక్షేమానికి తమ వంతు సహకారం ఉంటుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

## వైభవంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరాముడి చక్రస్నానం

### రాత్రి ధ్వజావరోహణంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 4:**

రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన శనివారం ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు.

ఆలయంలో ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు తిరుచ్చిలో, సుదర్శన చక్రత్తాళ్వార్ పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు వేంచేశారు.

ఉదయం 10.30 నుండి 11.15 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు.

ఇందులో సీతారామ లక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంతో అభిషేకాలు అందుకున్నారు. అనంతరంఅర్చకులు వేదమంత్రోచ్చారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు.

రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో శ్రీకోదండరామ స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగిశాయి.

ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో ప్రశాంతి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**ఏప్రిల్ 5న శ్రీ కోదండరాముని పుష్పయాగం :**

శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 5వ తేదీ ఆదివారం సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.

## నిషేధిత ఆస్తులపై మొగల్తూరు మండలంలో అవగాహన గ్రామసభలు తహసిల్దార్ రాజ్ కిషోర్

**మొగల్తూరు ఏప్రిల్ 04 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు మండలంలో ఈనెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు గ్రామాలలో 22 A(1) నిషేధిత ఆస్తుల జాబితా పరిశీలన పై గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మొగల్తూరు మండలం తాసిల్దార్ కే రాజ్ కిషోర్ ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. 7 వ తేదీన శేరేపాలెం, ఎనిమిదో తేదీన మొగల్తూరు, 9వ తేదీన పేరుపాలెం నార్త్, పదో తేదీన ముత్యాలపల్లి, మరియు కొత్త ఆట, 13 వ తేదీన వారతిప్ప, 15వ తేదీన కాళీపట్నం, గ్రామాలలో గ్రామసభలు జరుగుతాయని తెలిపారు. గ్రామ సభలలో రెవిన్యూ ఎండోమెంట్ వక్, పంచాయతీరాజ్ రికార్డుల ఆధారంగా నిషేధిత ఆశలపై పరిశీలన చేయబడుతుందని ఆయన తెలిపారు. గ్రామ సభలను గ్రామ ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కోరారు.

## అంపాపురం ప్రజల చిరకాల కోరిక సాకారం చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు





**గన్నవరం జన సముద్రం ప్రతినిధి సురేష్**

చెరువులు ఊరి ఉమ్మడి ఆస్తులని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులందరి పైన ఉందని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం బాపులపాడు మండలం అంపాపురం గ్రామంలో గత 14 ఏళ్లుగా పూడికతో నిండిపోయి నిరుపయోగంగా మారిన అంపాపురం కోడి కాలవ పునరుద్ధరణ పనులను ఆయన స్థానిక నాయకులు, రైతులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించినందుకు గ్రామ ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరు కాలవ నుంచి గ్రామంలోని మూడు ప్రధాన చెరువులకు నీటిని అందించే ఈ కోడి కాలవ 14 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైంది. స్థానికులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగానే ఆయన వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతేకాక, ఎమ్మెల్యే తన సొంత నిధులతో గతంలో అందించిన మూడు మోటార్ల సహాయంతో నీటిని లిఫ్ట్ చేసి నేరుగా చెరువులు నిండేలా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఆక్రమణలకు గురైన చెరువులను స్వయంగా పర్యవేక్షిస్తూ బాగు చేయించి అభివృద్ధి చేయడమే కాకుండా, త్వరలో ఈ చెరువుల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అలానే ఎక్కడెక్కడ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలో చూసి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 14 ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు గ్రామస్తులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ పార్టీ అధ్యక్షుల సుంకర రాజా వేణు గోపాల్,బాపులపాడు మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు వలివేటి కిషోర్ , టీడీపీ నాయకులు అల్లంశెట్టి శ్రీమన్నారాయణ, కోడె రేవంత్ ,యాళ్ళ శ్రీధర్, కోడె శ్రీనివాసరావు, దండుబోయిన రాంపండు, పుట్టి నాగరాజు, అల్లంశెట్టి శేషు , మోతుకూరి మాణిక్యాలరావు గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోట అంజన్న స్వామికి విశేష పూజలు.


### -నన్ను ఎక్కడ కొలిచితే అక్కడే ప్రత్యక్షమవుతానన్నా అంజన్న స్వామి



**కుందుర్పి ఏప్రిల్ 4 జనసముద్రం న్యూస్ :**

మండల కేంద్రమైన కుందుర్పి లో వెలిసిన కోట అంజన్న స్వామికి ఎంతో అత్యంత వైభవంగా విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు ప్రతి శనివారం రోజున అల్లాపురం వద్రపల్లి ఆంజనేయస్వామి, బెస్తరపల్లి అలుకూరు ఆంజనేయ స్వామి, బొబ్బిలి కుంట ఆంజనేయస్వామి, స్వామికి భక్తులు భక్తిశ్రద్ధలతో నియమనిష్ఠితో స్వామివారికి రకరకాల పుష్పాలంకరణ,ఆకు పూజ, పంచామృతము, తీర్థ ప్రసాదాలు ప్రసాదించారు. తద్వారా భక్తులు నవగ్రహాల చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి వారి మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తులు సంతానం లేని వారు సంతానం కలిగించలని నరదృష్టి నుంచి మమ్మల్ని విముక్తి కలిగించాలని వారు గణపతి పూజ, నవగ్రహాలు పూజ, , చేసి స్వామివారి అనుగ్రహం పొందారు.

## దోమల .. దండయాత్ర







**నందవరం మండలం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 4**

నందవరం మండలంలో కనకవీడు పేట గ్రామంలో దోమలు దండయాత్ర చేస్తున్నాయి. దోమల బారినపడి పలువురు జ్వరాలతో బాధపడుతున్నారు. పల్లెల్లో ఫాగింగ్ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో దోమల బెడద తీవ్రంగా ఉంది. నెల రోజులకు ఒకసారైనా ఫాగింగ్ చేయవలసి ఉండగా, వాటి ఊసే లేకపోవడంతో రోజురోజుకూ దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. డ్రెయినేజీ వ్యవస్థలు సక్రమంగా లేకపోవడం, పూడుకుపోవడం, మరుగుదొడ్ల కొరత వంటి కారణాలతో దోమల పెరుగుదల అధికమైందని వైద్యులు చెబుతున్నారు.

ఎడిస్ ఈజిప్ట్ దోమల వల్ల డెంగ్యూ, ఎనాఫిలిస్ దోమల వల్ల మలేరియా, క్యూలెక్స్ దోమల వల్ల బోదకాలు వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

పరిసరాల అపరిశుభ్రత వల్ల నీరు కలుషితమై టైఫాయిడ్ ,కలరా, కామెర్లు వంటి వ్యాధులూ పెరిగే అవకాశముందని ఆరోగ్యశాఖ అధికారులు సూచిస్తున్నారు.

ఆరోగ్య విస్తరణ అధికారులు, ఆశా వర్కర్ల ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజలకు సూచనలు చేయాల్సి ఉండంగా, ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

-పూడుకుపోయిన డ్రైనేజీలు
- వల్లెల్లో జ్వరాల బారిన జనం
- డెంగీ, మలేరియాల వ్యాధులు సోకుతాయనే భయం
- మూలకు చేరిన సాగింగ్ యంత్రాలు
- నీటి నిల్వలు, అపరిశుభ్రతపై అవగాహన కల్పించని అధికారులు

మండలంలో పదేడు గ్రామ పంచాయితీలుండగా కేవలం కొన్ని గ్రామ పంచాయతీలకు మాత్రమే ఫాగింగ్ యంత్రాలను ప్రభుత్వం అందజేసింది. పదిహేను రోజులకొకసారి గ్రామాల్లో ఫాగింగ్ చేయాల్సి ఉండగా, క్షేత్ర స్థాయిలో పాగింగ్ చేయడం లేదు. వాటి నిర్వహణ సక్రమంగా లేకపోవడం, మూలకు పెట్టడంతో చెడిపోయాయి. వాటి రిపేర్ చేయడానికి రూ. వేలల్లో ఉండగా అధికారులు మొగ్గు చూపడం లేదు. దోమల నివారణకు పొగింగ్ చేసేందుకు బయట యంత్రాలు తీసుకవచ్చి పొగింగ్ చేస్తున్నారు. ఇకనైనామండలాల్లోవైద్యఆరోగ్యశాఖాధికారులు స్పందించి గ్రామంలో మురుగు నీరు నిల్వలేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయం - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు .

### చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ ఓ వరం - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 4:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ధ్యేయమని నియోజకవర్గ ఇన్చార్జ్చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం ఒంటిమిట్ట/సిద్ధవటం మండలాలలో పర్యటిస్తూ చేనేతల ఉచిత విద్యుత్ అవగాహన సదస్సు కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ ఓ వరమని,చేనేతలు బలపడితేనే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందనన్నారు

అదేవిధంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఏ చేనేత మగ్గాలు ఆగిపోకూడదని ఎన్నికల హామీలు ఎన్నికల హామీలో భాగంగా ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగాభారతదేశసంస్కృతి,సాంప్రదాయాలను ప్రపంచమే గుర్తించేటట్లుగా చీరకట్టు,ధోతి ప్రత్యేకమైన వస్త్రధారణ ఆదర్శంగా ఇచ్చినటువంటి నేతను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని జగన్ మోహన్ రాజు తెలియజేశారు.





అదేవిధంగా చేనేతలను కాపాడుకోవడం కోసం కూటమి ప్రభుత్వం చేనేత వస్త్రాల పైన జిఎస్టిని తీసివేసిందని,మగ్గాలకు 200 యూనిట్లు/ పవర్లూమ్ లకు 500 యూనిట్లు ఉచితంగా ఇస్తుందన్నారు.

మన ప్రాంతమైన మాధవరం చీరలు ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన చీరలని చమర్తి గుర్తు చేశారు.

చేనేతలంతా ఐక్యంగా ఉండాలని,కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని జగన్ మోహన్ రాజు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, ఒంటిమిట్ట, సిద్ధవటం, మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య, టిడిపి సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు, నామాల వెంకటయ్య శ్రీహరి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేసవి తాపం నుండి విముక్తి: రామవరప్పాడులో ఘనంగా కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ

**విజయవాడ.రామవరప్పాడు, ఏప్రిల్ 4:**
**జన సముద్రం ప్రతినిధి సురేష్**

ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో సామాజిక బాధ్యతగా వాసవి జాగృతి ఇంటర్నేషనల్ పితృదేవోభవ క్లబ్ (రామవరప్పాడు) చేపట్టిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం వరుసగా మూడవ రోజు కూడా ఉత్సాహంగా కొనసాగింది. రామవరప్పాడు సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ శిబిరం ద్వారా వందలాది మంది బాటసారులు తమ దాహార్తిని తీర్చుకున్నారు.

నేడు తమ్మన సుబ్బారావు కుమారుడు జగదీష్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ పంపిణీ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించారు. ఆడంబరాలకు పోకుండా, ఎండలో ప్రయాణించే సామాన్యుల కోసం మజ్జిగ పంపిణీకి సహకరించడం పట్ల స్థానికులు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రసాదంపాడు గ్రామ పెద్ద సర్నాల బాలాజీ మరియు రామవరప్పాడు మాజీ ఉపసర్పంచ్ కొల్ల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, వేసవి కాలంలో మంచినీరు, మజ్జిగ పంపిణీ చేయడం అత్యంత ఉత్తమమైన సేవ అని పేర్కొన్నారు. క్లబ్ అధ్యక్షుడు జూలూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ, పితృదేవోభవ క్లబ్ ద్వారానిరంతరంసేవాకార్యక్రమాలునిర్వహిస్తున్నామని, దాతల ప్రోత్సాహంతో ఈ మజ్జిగ పంపిణీని మరింత కాలం కొనసాగిస్తామని ప్రకటించారు.







ఉదయం నుండి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులు, డ్రైవర్లు, కూలీలు మరియు బాటసారులు ఈ కేంద్రాన్ని సందర్శించి మజ్జిగ స్వీకరించారు. శుభ్రమైన, చల్లని మజ్జిగను నాణ్యతతో అందిస్తుండటం విశేషం.

ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యవర్గ సభ్యులు, తమ్మన సుబ్బారావు కుటుంబ సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని విజయవంతం చేశారు.

సేవా దృక్పథంతో ముందుకు వస్తున్న దాతలకు ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీ శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవము

- **రాజకీయాలకు అతీతంగా పలువురు ప్రముఖులు**
- **చల్లా.వెంకట సుబ్బారెడ్డి(బాబు) అందరికీ ప్రత్యేక ఆహ్వానం**

**పాపిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 04 రైల్వే కోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు**

భారత దేశంలోని ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులువారిపల్లె మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ, పాపిరెడ్డి పల్లె గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ శ్రీ శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా చల్లా .వెంకటసుబ్బారెడ్డి (బాబు) చల్లా కళావతి దంపతులు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి గారి శ్రీమతి టిడిపి రాష్ట్ర మహిళా నాయకులు ముక్కా వరలక్ష్మి రెడ్డి వారికి మరియు రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సోదరులు ముక్క చెంగల్ మనోహర్ రెడ్డి ముక్క భారతమ్మ దంపతులకు, ముక్క మధుసూదన్ రెడ్డి, ముక్క ఉమాదేవి రెడ్డి దంపతులకు ప్రత్యేక ఆహ్వానం పలికారు పామూరు రామసుబ్బారెడ్డి (రామిరెడ్డి) పామూరు సుజనమ్మ దంపతులు రాజంపేట శాసనసభ్యులు వారికి ప్రత్యేక స్వాగతంతో ఆహ్వానించారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట పార్లమెంటరీ విభాగం యువ నాయకులు పామూరు దీపక్ రెడ్డి రైల్వే కోడూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు వారికి ప్రత్యేక స్వాగతంతో ఆహ్వానించారు చల్లా వెంకటరెడ్డి , చల్లా శాంతమ్మ దంపతులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓబులవారిపల్లి మండలం అధ్యక్షులు కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి ,వారికి పలువురు దళిత నాయకుల వారికి ప్రత్యేక స్వాగతంతో ఆహ్వానించారు చల్లా లక్ష్మీకర్ రెడ్డి చల్ల విజయభారత రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా పొద్దుటూరు ప్రముఖ పారిశ్రామిక వ్యాపారవేత్త కల్లూరు వాస్తవ్యులు శ్రీధర్ రెడ్డి , కృష్ణవేణి దంపతులకు, టిటిడి ఉద్యోగులు శ్రీరాముల్ రెడ్డి, అనితమ్మ దంపతులకు, హైదరాబాద్ పట్టణం, నివాసులు పుల్లంపేట మండలం ఉడుము వారి పల్లె వాస్తవ్యులు ఎలకశిల. చంద్రశేఖర్ రెడ్డి సుమలత దంపతులకు, తిరుమల నివాసులు పాపిరెడ్డి పల్లె వాస్తవ్యులు, కొనిరెడ్డి వెంకటరెడ్డి, లక్ష్మీదేవి దంపతులకు, శ్రీకాంత్ దంపతులకు, పలువురు ఎన్ ఆర్ ఐ దంపతులు కువైట్, అమెరికా, లండన్, బెహరూన్, యమన, సౌదీ, యూకే, యూఎస్ఏ, జర్మనీ మరికొన్ని దేశాల నుండి శ్రీశ్రీ శ్రీ సీతారాముల కళ్యాణమునకు వచ్చిన వారందరికీ ప్రత్యేక స్వాగతం తెలిపిన కీర్తిశేషులు చల్లా జయరామిరెడ్డి గారి మనవరాలు నవ్య రెడ్డి సంతోష్ రెడ్డి, దంపతులు కళ్యాణంలో పాల్గొని దేశములో ఏ గ్రామంలో ఇప్పటివరకు జరగని విధంగా జరిపించినట్లు గ్రామం మొత్తం ఏ నోట విన్న అదే మాటగా ప్రత్యేకంగా శ్రీ శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణం జరిగిందని భారీ అతి భారీ అన్నసంతర్పణం , భారీ తీర్థప్రసాదాలను తిలకించిన భక్తులందరికీ చుట్టుపక్క గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అన్నప్రసాదాలను ప్రత్యేకంగా చల్లా జయరామిరెడ్డి, తనయుడు చల్లా వెంకటసుబ్బారెడ్డి (బాబు రెడ్డి) కళావతి దంపతులు ఏర్పాటుచేసి జరిపించారని గ్రామ ఆలయ కమిటీ ధర్మకర్త చల్లా నారాయణరెడ్డి ప్రత్యేకంగా పత్రికా రంగానికి తెలిపారు తెలియజేస్తున్నారు.



## రెండు చోట్ల 'మానవత' చలివేంద్రాలను ప్రారంభించిన గన్నవరం సీఐ శివప్రసాద్





గన్నవరం, జన సముద్రం ప్రతినిధి సురేష్

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం గన్నవరం గాంధీ చౌక్ సెంటర్లోనూ, వెంకటేశ్వర థియేటర్ సమీపంలోనూ ఏర్పాటు చేసిన చలివేంద్రాలను గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వి శివప్రసాద్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గన్నవరం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ మదుపల్లి బాలకృష్ణమూర్తి సిఐని సత్కరించారు. అనంతరం మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించారు. లక్నో ఎయిర్పోర్ట్ మాజీ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు దంపతుల దాతృత్వంతో మజ్జిగ వితరణ చేపట్టారు. ఈ వేసవికాలమంతా రెండు చోట్లా ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్విరామంగా చల్లటి తాగునీరు అందుబాటులో ఉంటుంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఛైర్మన్ బాలక్రిష్ణమూర్తితోపాటు, కన్వీనర్ కర్ర వరప్రసాద్, అధ్యక్షుడు వీసం ప్రసాదరావు, కార్యదర్శి వివి కృష్ణమోహన్, కోశాధికారి పొట్లూరి రామకృష్ణారావు, కమిటీ సభ్యులు గన్నే వెంకట్రావు, ఎస్ డి లాల్, వడ్లమూడి వెంకటేశ్వరరావు, వడ్లమూడి చంద్రశేఖర రావు, మోటమర్రి శేఖర్, ఎస్ ఏ వల్లి శివప్రసాద్ రెడ్డి, సంజీవరెడ్డి తదితర మానవతా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర శాశ్వత రాజధాని గా అమరావతి ఆమోదానికి మద్దతుగా నరసాపురంలో భారీ ర్యాలీ





మొగల్తూరు ఏప్రిల్ 04
జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని ఆమోదించిన సందర్భంగా, నరసాపురంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మరియు నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో శివాలయం సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు "జై అమరావతి జై జై అమరావతి" నినాదాలతో ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, నరసాపురం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు మాట్లాడుతూ, లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందడం ప్రతి ఆంధ్రుడికి గర్వకారణమని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని, అమరావతి ప్రజల రాజధాని అని, రైతుల త్యాగాలకు లభించిన న్యాయం అని తెలిపారు. అదే విధంగా, వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తం చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను రాజధాని లేని రాష్ట్రంగా మార్చిన పరిస్థితిని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చి, అభివృద్ధి పనులను వేగవంతం చేసిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచేతుల మీదుగా గోద్రెజ్ కంపెనీ వారిచే పోలీస్ వాహనం బహుకరణ



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్04

సీతానగరం లోని గోద్రెజ్ ఆగ్రో విట్ కంపెనీ వారు CSRఫండ్స్ క్రింద చింతలపూడి పోలీస్ స్టేషన్ కు బొలెరో వాహనం ను ఉచితంగా ఇచ్చారు.

ఈ వాహనం ను శనివారం ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నందు జిల్లా పోలీస్ అధికారి సమక్షంలో శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ పోలీసులకు అందించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త వాహనం ను ను వినియోగించు కొని నేరాలను సమర్ధవంతంగా పనిచేయాలని సూచించారు

కార్యక్రమంలో ఏలూరు డీస్పీ శ్రావణ్ కుమార్, దిశ డీస్పీ , చింతలపూడి సీ ఐ క్రాంతి కుమార్, ఎస్ ఐ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధిపై మంత్రి ఆనంతో ఈవో, ట్రస్ట్ బోర్డు సభ్యులు భేటీ.




మంత్రికి స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 4 ద్వారకాతిరుమల.

ద్వారకాతిరుమల ఈవో యర్రం శెట్టి. భద్రాజి, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, ఎస్. వి. ఎన్ నివృత్ రావు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని తాడేపల్లిలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న నిర్మాణ పనులు, అభివృద్ధి కార్యక్రమాలు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మరిన్ని సౌకర్యాలు, వసతి, త్రాగునీరు వంటి మౌలిక వసతులను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని ఈవో విజ్ఞప్తి చేశారు. ఇటీవలే పూర్తయిన అభివృద్ధి పనులు అలాగే త్వరలో ప్రారంభించబోయే కార్యక్రమాల గురించి, భక్తులకు అందిస్తున్న సదుపాయాలపై ఈవో మంత్రికి వివరించారు.

ఈవో , ట్రస్ట్ బోర్డు సభ్యులు ప్రతిపాదనలపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ. ద్వారకాతిరుమల ఆలయం ఆధ్యాత్మిక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు .ఆలయ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హామీ ఇచ్చారు.

## శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం



దాతకి నిత్యాన్నదాన పత్రాన్ని అందజేస్తున్న ఏఈవో.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 4 ద్వారకాతిరుమల.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శనివారం విజయవాడ వాస్తవ్యులు గుడి భరత్ కుటుంబ సభ్యులు రూ.1,00,000/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

## బి.అర్. నాయుడును వెంటనే తొలగించాలి. :-ఎమ్మెల్సీ. మేరీగా. మురళీదర్.

- బీఆర్. నాయుడును టీటీడీ ఛైర్మన్ గా కొనసాగించడం హేయం
- ఎమ్మెల్సీ, వైసీపీ గూడూరు నియోజకవర్గ ఇంచార్జ్ మేరిగ మురళీధర్



నెల్లూరు, (గూడూరు)ఏప్రిల్ 4
జనసముద్రం న్యూస్ జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి.

బీఆర్. నాయుడును టీటీడీ ఛైర్మన్ గా కొనసాగించడం హేయమైన చర్య అని ఎమ్మెల్సీ, వైసీపీ గూడూరు నియోజకవర్గ ఇంచార్జ్ మేరీగ మురళీధర్ అన్నారు. శనివారం గూడూరు సనత్ నగర్ వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాతు. టీటీడీ ఛైర్మన్ గా బీఆర్. నాయుడు బాధ్యతలు తీసున్నప్పటి నుండి పవిత్ర పుణ్యక్షేత్రంలో నేరాలు, ఘోరాలు అధికమాయ్యాయన్నారు. చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా తొక్కిశాటలో భక్తులు చనిపోవడం చూశామన్నారు. లడ్డూ విషయమై టీడీపీ నేతలు అనవసరగందరగోళం సృష్టించిఅభాసుపాలయ్యారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఓ మహిళతో అసభ్య ప్రవర్తనతో మళ్ళీ వార్తల్లోకి ఎక్కారన్నారు. ఇన్ని జరుగుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి బీఆర్. నాయుడుపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. గతంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆరోపణలు వచ్చిన వెంటనే తొలగించిన విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్. నాయుడు అధికార అహంతో విర్ర వీగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వెంటనే బీఆర్. నాయుడును సస్పెండ్ చేసి ముఖ్యమంత్రి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మండల అధ్యక్షులు మల్లు విజయ్ కుమార్ రెడ్డి, కోట మండల అధ్యక్షులు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, వైసీపీ కోట మండలం సీనియర్ నాయకులు శశి రెడ్డి, గూడూరు టౌన్ ఉపాధ్యక్షులు సుభాన్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి షంషీర, జిల్లా ప్రచార కమిటీ సభ్యులు వేణు రెడ్డి, జిల్లా బూత్ కమిటీ సభ్యులు మనుబోలు రూపేష్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ ఐటీ విభాగ అధ్యక్షులు వెంకటరమణ, గూడూరు టౌన్ మహిళా అధ్యక్షులు సుజన రెడ్డి, కోట మండలం అధ్యక్షులు రేష్మ, చిల్లకూరు మండలం ముస్లిం మైనారిటీ అధ్యక్షులు ఇస్మాయిల్ భాష, సర్వేపల్లి శీనయ్య, జమల్ల వాసు, రఫీ, అన్నం మురళి, ఇసళ్ల సురేష్, బొద్దు జయరామయ్య, బండి పెంచలయ్య, తదితర ముఖ్య నాయకులు

వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడూరు 2వ పట్టణం లో రన్ ఫర్ జీసస్ ర్యాలీ

### సర్వ మానవాళి పాప పరిహారార్థం సిలువలో ప్రాణాలర్పించిన యేసు క్రీస్తు అందరికి ప్రభువుఇశ్రాయేల్ కుమార్, అబ్దుల్ రహీంలు



నెల్లూరు, ( గూడూరు)ఏప్రిల్ 4
జనసముద్రం జిల్లా ప్రతినిధి

గూడూరు టౌన్,రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరీ, సోదరులు గూడూరు 2వ పట్టణం కోర్ట్ సెంటర్ నుండి గాంధీ నగర్ వరకు రన్ ఫర్ జీసస్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా టీడీపీ తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎం.డి. అబ్దుల్ రహీం లు పాల్గొని మాట్లాడుతూ సర్వ మానవాళి పాప పరిహారార్థం యేసు ప్రభువు ముళ్ల కిరీటం ధరించి, కాళ్ళు, చేతులలో మేకులు కొట్టబడి ఆ కలువరి సిలువ లో నలుగగొట్టబడి రక్తం కార్చి గుడ్ ఫ్రైడే నాడు మరణించడం జరిగిందని, మరల 3వ రోజు అనగా ఆదివారం ఈస్టర్ దినాన పునరుత్తానుడై తిరిగి లేచి పరలోకం చేరారని, ఈ సువార్త ను ప్రజలకు చాటి చెప్పేందుకు ఈస్టర్ ముందు రోజు ఈ రన్ ఫర్ జీసస్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దీనిలో కుల, మతాలకు అతీతం గా అందరు పాల్గొనాలని, యేసు క్రీస్తు అందరికి ప్రభువని, కనుక ప్రతి ఒక్కరు యేసు చూపిన సన్మార్గం లో నడుచుకొని ఆత్మీయ మేలు పొందుకొని శాంతి, సౌభ్రాతృత్వశీ మెలగాలన్నారు. ప్రపంచంలో నేడు యుద్ధములతో మానవాళి మనుగడకే ప్రమాదం ముంచుకొస్తుందని, యేసు చూపిన శాంతి మార్గం లో నడుచుకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. అనంతరం పాస్టర్ ప్రశాంత్ కుమార్ గారు మాలవ్య నగర్ సెంటర్ నందు యేసు మరణం మరియు పునరుత్తానం గూర్చి వాక్య సందేశం ఇవ్వగ, గాంధీ నగర్, ఇందిరమ్మ కాలనీ లోని జీవము గల దేవుని సంఘం నందు ముగింపు ప్రార్థన, ఆశీర్వాదశీ తో ర్యాలీ ముగించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో గూడూరు టౌన్ & రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్సులు బక్కా రత్న శేఖర్, వేల్పుల ప్రభుదాస్,టీడీపీ గూడూరు పట్టణ ఎస్.సి. సెల్ ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్ కుమార్, పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు దైవసేవకులు డేనియల్ రాజు,కిషోర్ కుమార్, ప్రశాంత్ కుమార్, జయరాజు, ఇస్సాకు, ధన్యాసి విజయకుమార్, వంగేపరపు నాగరాజు, క్రైస్తవ సోదరీ, సోదరులు, సండే స్కూల్ పిల్లలు, యూత్ తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటిలో సితార హాస్పిటల్‌ను ప్రారంభించిన సుగవాసి ప్రసాద్ బాబు






రాయచోటి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 04:

అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని గాలివీడు రోడ్, హరనాథవీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన సితార హాస్పిటల్ (ఆర్థో, స్పైన్ మరియు మెటర్నిటీ క్లినిక్) ప్రారంభోత్సవ కార్యక్రమంశనివారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు మరియు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారులి.

**ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ..**

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రాయచోటి ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు.

ముఖ్యంగా ఎముకల వ్యాధులు, వెన్నుపూస సమస్యలు మరియు గర్భిణీ స్త్రీలకు అవసరమైన వైద్యం ఒకే ప్రాంగణంలో లభించడం వల్ల స్థానిక ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

వైద్య వృత్తి అనేది పరమ పవిత్రమైనదని, డాక్టర్ పగడాల మణికంఠ బాబు, డాక్టర్ భవ్య మానవీయ కోణంలో రోగులకు సేవలు అందించి సితార హాస్పిటల్‌ను ఆదర్శంగా నిలపాలని కోరారు.

హాస్పిటల్ యాజమాన్యం ఆహ్వానం మేరకు విచ్చేసిన సుగవాసి ఆసుపత్రిలోని అత్యాధునిక వైద్య పరికరాలను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వీరభద్రస్వామి ఆలయ మాజీ చైర్మన్ ఎద్దుల ప్రసాద్ లతో పాటు పట్టణంలోని పలువురు ప్రముఖ వైద్యులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. హాస్పిటల్ ప్రారంభోత్సవం సందర్భంగా స్థానికులు వైద్యులకు మరియు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అక్రమాలు తొలగించి రహదారి నిర్మాణం చెప్పటండి గ్రామస్తులు ధర్నా





మొగల్తూరు ఏప్రిల్ 04
జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం మొగల్తూరు గ్రామపంచాయతీ పరిధి పెద్ద రామాలయం నుండి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వరకు అక్రమాలను తొలగించి రహదారి నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ కోట వద్ద గ్రామస్తులు ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ,9-3-2026 తేదీన అక్రమ నిర్మాణాల తొలగింపు పై పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు అధికారులు నిమ్మకు నీరేత్తనట్లు వ్యవహారించారని ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు, పలుమార్లు సంబంధిత అధికారులకు తెలియజేసిన స్పందన లేకపోవడంతో ధర్నాకు దిగాల్సి వచ్చిందని తెలిపారు, సంబంధిత కాంట్రాక్టర్ కనీస అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఆక్రమణలు తొలగించకుండా రహదారి నిర్మాణం చేపడితే ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని అక్రమనిర్మాణాల వల్ల రహదారి కుంచించుకుపోయి రహదారి గుండా ప్రయాణించే ప్రయాణికులు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అత్యవసర పరిస్థితిలో వాహనాలు రాకపోకలకు ఆటంకం కలుగుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు, వెంటనే అధికారులు స్పందించి అక్రమాలను తొలగించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనలను నాయరా పెట్రోల్ బంక్ వద్ద 216 జాతీయ రహదారిపై మరింత ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈ ధర్నా లో వై గణపతి, ఎస్ సూరిబాబు, ఆర్ సత్యనారాయణ, వి ఆంజనేయులు, ఎస్ వెంకన్న బాబు, ఎం సుబ్రహ్మణ్యం, ఎస్ఏసుబాబు, జి మణికంఠ, కే శ్రీనివాసు, ఎస్ రాము, సంకుతారక సాయి, వైఏడుకొండలు, ఎస్ నాగబాబు, బి లక్ష్మణ్, జి ప్రభాకర్ తదితరులు గ్రామస్తులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పట్టాభి రామాలయం ప్రతిష్టకు పిన్నెల్లికి ఆహ్వానం.

### రామాలయప్రతిష్టకు పిన్నెల్లి ని ఆహానిస్తూన్న రా చకొండ వైసీపీనాయకులు.



జన సముద్రం న్యూస్ , ఏప్రిల్ 4 పుల్లల చెరువు.

పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు,మాచర్ల నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు పిన్నెల్లి.రామకృష్ణా రెడ్డిని ఈ నెల 8 వ తేదీన జరిగే రామాలయం ప్రతిష్టకు హాజరు కావాలని రాచకొండ గ్రామ వైసిపి నాయకులు శని వారం కోరారు. నూతన పట్టాభిరామాల య ప్రతిష్టకు రావాలని ఆహ్వాన పత్రిక ను అందజేశారు.ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి.చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి.రామకృష్ణారెడ్డి ని రాచకొండ వైసిపి నాయకులు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నారు. బంగారు రెడ్డి,డిపి యల్లయ్య,లేళ్ల.వెంకటరెడ్డి,ఇమ్మడిశెట్టి. సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# కొండమోడు వేర్ హౌస్ గోదాం రోడ్డు నందు ఆరోగ్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్

(జనసముద్రం )(నాయక్)( రాజుపాలెం ):
మండలం కొండమోడు వేర్హౌస్ రోడ్డు నందు పై అధికారుల శ్రీ ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపాసంచాలకులు గారి ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి వేసవి కాలంలో వృద్ధులు గర్భిణీ స్త్రీలు పిల్లలు వడదెబ్బ, నీరసం నుంచి తప్పించుకోవడానికి ప్రతిరోజూ 3-4లీటర్ల నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలి. ఎండలో వెళ్లేటప్పుడు రుమాలు చున్నీ టోపీ గొడుగు కాటన్ దుస్తులు, సన్‌స్క్రీన్ వాడాలి, మధ్యాహ్నం 11-5గంటల మధ్య బయటకు వెళ్లకపోవడం ఉత్తమం. పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా శరీరాన్ని చల్లగా



ఉంచుకోవచ్చు.

**ముఖ్యమైన వేసవి జాగ్రత్తలు:**
హైడ్రేషన్: దాహం వేయకపోయినా తరచుగా నీరు తాగాలి, నిమ్మరసం, కొబ్బరి నీరు, సబ్జనీరు రాగి జావా సంకటి మజ్జిగ వంటివి తీసుకోవాలి.
ఆహారపు అలవాట్లు: సులభంగా అరిగే, తేలికపాటి ఆహారం తినాలి. పుచ్చకాయ, కర్బూజా, దోసకాయ వంటి జలశాతం ఉన్న పండ్లను ఆహారంలో చేర్చుకోవాలి.
వస్త్రధారణ: లేత రంగులో ఉండే కాటన్ దుస్తులు ధరించాలి.
**ఎండలో జాగ్రత్తలు:** అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం ఎండలో బయటకు వెళ్లకూడదు. బయటకు వెళ్లేటప్పుడు టోపీ, సన్ గ్లాసెస్ (కళ్లద్దాలు), సన్ స్క్రీన్ లోషన్ వాడాలి.
శారీరక శ్రమ: ఎండలో కఠినమైన వ్యాయామాలు, పనులు చేయకూడదు.
**ఇంటి వాతావరణం:** ఇల్లు, ఆఫీసులను చల్లగా ఉంచుకోవాలి.
వడదెబ్బ లక్షణాలు (తలతిరగడం, నీరసం) కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. అని తెలియపరచి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుష్ మందులను ఏఎన్ఎం శారద సైదా మరియమ్మ మరియు సుజాత సుగుణమ్మ ఆధ్వర్యంలో పంపిణీ చేయడంజరిగింది. ఈకార్యక్రమంలోఎస్.లక్ష్మీనారాయణ కాంపౌండర్ ఆయుష్ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు ఆశలు మరియమ్మ సుజాత. రత్నకుమారి దేవిద్రాజు సునీత నయోమి కాంతమ్మ వెంకటేశ్వర్లు నాగేంద్రం బిక్షాలు ఆయేషా మీరావి మొదలగు వారు పాల్గొన్నారు

# ఫినో బ్యాంక్ పేరుతో మోసాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండుపోగుల నేపాల్ డిమాండ్.-

ఎమ్మిగనూరు మండలం ,
జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 4
ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఫినో బ్యాంక్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండుపోగులు నేపాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంపులు గుంపులుగా ఉన్న వారిని చూసి ఫినో బ్యాంకుకు సంబంధించిన ఏజెంట్లు తక్కువ అమౌంట్ తో అకౌంట్లు చేస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని పత్రికల్లో రావడం ఆలోచించాల్సిన విషయమని అన్నారు. అలాగే కొంతమంది అకౌంట్ హోల్డర్లను నేను కలవగా మా మిత్రులు చాలా మంది మోసపోవడం జరిగిందని చేప్పడం చాలా విడ్డురం అని తెలిపారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం అగ్రహారం గ్రామానికి చెందిన కొందరు బస్టాండ్ సమీపంలో ఉన్న మొబైల్ సెంటర్లో పని చేస్తున్న వారు ఒక్కరు, పెద్ద పార్కు సమీపంలో ఉన్న వారు ఒక్కరు, గార్లదిన్నె గ్రామంలో కొందరు, కలుగొట్ల గ్రామంలో కొందరు ఇలా చాలా గ్రామాల ప్రజలు నష్టపోవడం జరిగిందని నాకు



తెలిపారు. నా దగ్గరకు వచ్చి అకౌంట్ చేసి ఎల్లవేళలా మీ వెంటనే ఉంటానని, మీకు డబ్బును మీ ఇంటి దగ్గర వచ్చి ఇస్తానని మా డబ్బులు పడిన వాటిని పడలేదని కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేస్తున్నాడని తెలిపారు. అకౌంట్లు చేయడం టార్గెట్ గా పెట్టుకుని ప్రజలకు అకౌంట్లో చేసి, వారి ఏటీఎం కార్డు పిన్ జనరేట్ చేయకుండా మోసం చేస్తున్నాడని తెలిపారు. సాక్షాదారాలతో సహా అకౌంట్ హోల్డర్లు ఇవ్వడం జరిగింది. సోమవారం జరుగు ప్రజా దర్బార్ లో అతను పైన ఎస్పీ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈయన అకౌంట్లో ఓపెన్ చేసి ప్రజలకు రావలసిన అమౌంటును మధ్యలో కాజేస్తున్నాడని అకౌంట్లో హోల్డర్లు చెప్పడం జరిగిందని తెలియజేశారు. ఒక పత్రికలో అయితే ప్రజలకు జరుగుతున్న మోసాలపై ప్రత్యేక కథనం రాయడం జరిగింది. ఆ పత్రికలో వచ్చిన కథనాన్ని విచారించగా ప్రజలు చెబుతుంటే ప్రజలు తీవ్ర స్థాయిలో ఇబ్బందులకు గురిఅయినట్లు తెలుస్తుంది. ఈ ఫినో బ్యాంకు ఎమ్మిగనూరు ఏజెంట్ పై తన అకౌంటును నేరుగా డబ్బులు పడటం ఏంటని తన అకౌంట్లో ట్రాన్సక్షన్ ఎంక్వయిరీ చేస్తే తప్ప ప్రభుత్వం నుంచి తల్లికి వందనం, రైతు భరోసాలాంటి పథకాలు అన్నిటిని మోసం చేశాడని తెలిసింది. చదువు లేని రైతులను అమాయకులైనటువంటి వారిని మోసం చేయడం జరుగుతుందనీ కాబట్టి తక్షణమే ఇలాంటి వారిపై విజిలెన్స్, ఎసిబి అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఇతను వేలల్లో కాదు కోట్లలో ట్రాన్స్ఫర్ ట్రాన్ క్షన్ జరిగిందని, అకౌంటు దారులకు నేరుగా డబ్బులు పడే విధంగా చూడాలని అకౌంట్ హోల్డర్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారాని తెలియజేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు.

# సుప్రీంకోర్టు తీర్పు పై పునః పరిశీలన చేయాలని కోరుతూ,స్థానిక పాడేరు

## సబ్ కలెక్టర్, లోకేష్ కుమార్ కు వినతిపత్రం అందజేసిన సిఆర్పిఎస్ నాయకులు

జిల్లాఇంచార్జి జనసముద్రంన్యూస్ తేదిఏప్రిల్4
అల్లూరి జిల్లా పాడేరు అణగారిన బడుగు బలహీన వర్గాల కోసం,బహుజనుల కోసం,నవభారత రాజ్యాంగ నిర్మాత,బాబా సాహెబ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి, భారతదేశ ప్రజలకు అందించడం జరిగింది,రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26వ తారీఖున భారత పార్లమెంటు ఆమోదించడం జరిగింది,అనంతరం 1950 జనవరి 26వ తారీఖున భారతదేశంలో గణతంత్ర రాజ్యాంగం ఏర్పడడం జరిగింది,భారత రాజ్యాంగం ద్వారా ఏడు ప్రాథమిక హక్కులను భారతీయులందరికీ రాజ్యాంగం కల్పించింది.
అందులో భాగంగా భారతీయులందరూ ఎవరికి నచ్చిన భగవంతుడిని వారు పూజించుకోవచ్చునని, ఎవరికి నచ్చిన మతాన్ని వారు ఆచరించవచ్చునని ఆ రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందని,
ఇప్పటివరకు భారతదేశంలో ఉన్న హిందూ,ముస్లిం, క్రిస్టియన్,ఇతర మతస్థులందరూ అన్నదమ్ములు మాదిరిగా జీవిస్తూ ఉన్నారని,అయితే ఇటీవల సుప్రీంకోర్టు క్రైస్తవ మతాన్ని స్వీకరించిన ఎస్సీ, ఎస్టీ,బీసీ మరియు ఓసి(ఈడబ్ల్యూఎస్)సామాజిక వర్గాలకు చెందిన వారికి రిజర్వేషన్లు వర్తించవని ఒక తీర్పునివ్వడం జరిగిందని,అది భారత రాజ్యాంగం యొక్క స్ఫూర్తికి విరుద్ధమని,వెంటనే సుప్రీంకోర్టు ఆ



తీర్పు పై పునః పరిశీలన చేసి,ఈ దేశంలో అణగారిన వర్గాలైన ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ వర్గాలకు,అదేవిధంగా ఆర్థికంగా వెనుకబడిన ఓసి వర్గాలకు,రిజర్వేషన్‌సౌకర్యాన్ని కొనసాగించాలని, వారి హక్కుల ఎలాంటి భంగం వాటిల్లకుండా భారత రాజ్యాంగాన్నిగౌరవిస్తూ,రిజర్వేషన్లు కొనసాగించాలని కోరుతూ సి ఆర్ పి ఎస్ నాయకులు,అల్లూరి సీతారామ్ రాజు జిల్లా (పాడేరు )పాస్టర్ ఫెలోషిప్ అసోసియేషన్ నాయకులు,మరి కొంతమంది పాస్టర్లు, పెద్దలు కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన పాడేరు సబ్ కలెక్టర్ లోకేష్ కుమార్ గారు మరియు ఏ ఓ అప్పలస్వామి గారు అరకు పార్లమెంట్ యం పి ప్రతినిధి మాజీ సర్పంచ్ వర్యులు గుమ్మా శ్యాంసుందరరావు ,తప్పకుండా అణగారిన వర్గాలకు,పేద బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ సౌకర్యాలు అందుబాటులో ఉండేటట్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి,అలాగే కేంద్ర ప్రభుత్వం దృష్టికితీసుకువెళ్లి,అందరికీ న్యాయం చేస్తామని,
ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. అర్హులైన పేదలకు,బడుగు బలహీన వర్గాలకు, వెనుకబడిన వర్గాలకు,హిందూ,ముస్లిం,క్రిస్టియన్ మైనారిటీ వర్గాలకు న్యాయం చేయడమే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ముఖ్య ఉద్దేశం అని, ఈ విషయంపై ఎవరు ఆందోళన చెందవద్దని, సబ్ కలెక్టర్ లోకేష్ కుమార్ తెలియజేశారు. తప్పకుండా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః పరిశీలన చేసి,అందరికీ న్యాయం జరిగేటట్లు గౌరవ సుప్రీంకోర్టు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి,అందరికీ న్యాయం జరిగేటట్లు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వై యస్ చిన్నారావు, పాస్టర్.మత్స్యరాజ్, పాస్టర్ సల్మాన్ రాజు, పాస్టర్ రిమలా జాన్, పాస్టర్ జోషప్, పాస్టర్ యోబు, పాస్టర్ తిమోతి, పాస్టర్ స్టీఫెన్, ఏ ఎస్ ఆర్ జిల్లా సిఆర్పిఎస్ నాయకులు, స్థానిక దైవజనులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

## ఉమ్మడి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మేకపాటి శాంతి కుమారి.

నెల్లూరు, ఏప్రిల్ 4 జనసముద్రం,ప్రతినిధి.
నెల్లూరు నగరంలోని స్థానిక స్టోన్ హౌస్ పేట రేబాల వారి వీధిలో ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ శాంతి కుమారి మాట్లాడుతూ
జిల్లా గ్రంథాలయ శాఖల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అభివృద్ధిలో భాగంగా సిబ్బంది తో సమీక్ష చేశారు విద్యార్థులకు విద్యాభివృద్ధికి మెటీరియల్స్ పంపిణి , నిరుద్యోగ యువతకు వారు ప్రిపేర్ అవుతున్న పరీక్షలకు సంబంధించి మెటీరియల్స్ పంపిణి చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. సామాజిక అజ్ఞానం కోసం ప్రజలు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు గ్రంథాలయ సేవలను వినియోగించుకోవాలని కోరారు.
గ్రంథాలయ అభివృద్ధికి దాతలు సహకారా అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.
ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అమరావతి రాజధాని ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ సేవలను కొనియాడారు. అమరావతి రాజధాని ఏర్పాటులలో అమరావతి రైతుల త్యాగం మరచిపోలేనిదని వారి త్యాగాన్ని ప్రశంసించారు.
అక్షయపాత్ర ఫౌండేషన్ వ్యవస్థాపక ప్రతినిధుల సహకారంతో సుమారు 2 లక్షలకు పైగా విలువ




చేసే కుర్చీలు, ప్యాడ్స్ కాంపిటేటివ్ మెటీరియల్స్ పంపిణీ చేయడం అక్షయ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక ప్రతినిధుల సహకారం మరువలేడుదని వారి సేవలను కొనియాడారు.

# పర్యావరణ పరిరక్షణకోసం తమిళనాడువాసి సైకిల్ యాత్ర

లక్కిరెడ్డిపల్లి: ఏప్రిల్ 04 జన సముద్రం న్యూస్
పర్యావరణాన్ని పరిరక్షించేందుకు గాను తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరుకు చెందిన ముత్తుసెల్వన్ సైకిల్ యాత్ర సాగిస్తున్నారు. సైకిల్ యాత్రలో భాగంగా శనివారం ఆయన లక్కిరెడ్డిపల్లెకు చేరుకుని స్థానిక అధికారులతో కలిశారు. ఈ సందర్భంగా ముత్తుసెల్వన్ మాట్లాడుతూ కోటి మొక్కలు నాటించాలనే లక్ష్యంతోపాటు పర్యావరణాన్ని పరి రక్షించాలని ఉద్దేశంతో తాను ఐదేళ్ల క్రితం సైకిల్ యాత్ర ప్రారంభించానన్నారు. ఇప్పటివరకు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో సైకిలాయాత్ర సాగించానని, త్వరలోనే ఇతర దేశాల్లో కూడా సైకిలాయాత్ర సాగించడానికి ప్రణాళికలు ఉన్నా యన్నారు. అనంతరం ముత్తు సెల్వన్ స్థానిక పోలీస్ అధికారులతో మర్యాదపూర్వకంగా కలిసి, తాను చేస్తున్న సైకిలాయాత్ర గురించి వివరించారు. ముత్తు సెల్వన్ను పలువురు అధికారులు, స్థానికులు ఆయనకు అభినందించారు ఈ కార్యక్రమంలో మల్లికార్జున, మనోహర్ రెడ్డి, శివయ్య, అల్తాఫ్, సహదేవ, గంగాధర్, సుధీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# అనంతపురం మార్కెట్ యార్డ్‌లో ఉచిత భోజన పథకం ప్రారంభం






రైతులు మరియు వ్యాపారస్తులతో కలసి భోజనం చేస్తున్న మార్కెట్ యార్డ్‌చైర్పర్సన్ పల్లవి

జనసముద్రం న్యూస్ అనంతపురం అర్బన్ ఏప్రిల్04
అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ బల్లా పల్లవి రైతులు మరియు వ్యాపారస్తుల సంక్షేమం కోసం కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రతి శనివారం మరియు ఆదివారం ఉచిత భోజన పథకాన్ని ఈరోజు ప్రారంభించారు.
ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పల్లవి మాట్లాడుతూ, సుదూర ప్రాంతాల నుంచి వచ్చే రైతులు, వ్యాపారస్తులకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మార్కెట్ యార్డ్‌లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.
ఇందులో భాగంగా త్వరలోనే మరుగుదొడ్ల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఇటీవల కొత్త వాటర్ ప్లాంట్‌కు అనుమతి లభించిందని, త్వరలోనే దాన్ని ప్రారంభించనున్నామని చెప్పారు.
ఉచిత అన్నదాన కార్యక్రమం మరియు అభివృద్ధి పనులు చేపట్టడంపై రైతులు, వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

తూర్పుగోదావరి/సీతానగరం/ఏప్రియల్ 4/జనసముద్రం న్యూస్ :
అనారోగ్యంతో బాధపడుతున్న వంగలపూడి గ్రామానికి చెందిన గండిమేను రామకృష్ణ కుటుంబానికి రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ శనివారం భరోసానిచ్చారు. ఇటీవల వైద్య ఖర్చుల కోసం రామకృష్ణ కుటుంబం ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేయగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ 3 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి ఆ పత్రాన్ని బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్ట కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యేకు రామకృష్ణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# వంగలపూడిలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ




తూర్పుగోదావరి/సీతానగరం/ఏప్రియల్ 4/జనసముద్రం న్యూస్ :
ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం వంగలపూడిలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. తహసీల్దార్ మరియు గ్రామ ప్రత్యేక అధికారి అంకం శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో, గ్రామంలోని మొత్తం 509 మంది రైతులకు గాను ప్రాథమికంగా 180 మందికి పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రీ-సర్వే డీటీ సీతారాముడు, వీఆర్వో పి. బాబురావు మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాలివీడు పిహెచ్ సి డాక్టర్ సస్పెండ్




జనసముద్రం న్యూస్, మదనపల్లి, గాలివీడు, 04 ఏప్రిల్ :-
గాలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విధులకు డుమ్మా కొట్టినట్లు తేలడంతో, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాలతో డిఎంహెచ్వో డాక్టర్ లక్ష్మీనరసయ్య సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. విధులకు హాజరు కాకుండా కూడా అటెండెన్స్ రిజిస్టర్లో సంతకాలు చేసి, వెళ్లినట్లు విచారణలో తేలడంతో డాక్టర్ మహమ్మద్ రఫీని సస్పెండ్ చేశారు. అలాగే విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మనోజ్ కుమార్ కు సోకజ్ నోటీసులు ఇచ్చారు.

# అధికారులు స్పందిస్తేనే ప్రజా సమస్యలకు పరిష్కారం..!

## ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి









జనసముద్రం న్యూస్, వెల్దుర్తి మండలం, ఏప్రిల్ 4:
ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారుల స్పందన ముఖ్య పాత్ర పోషిస్తోందని ఎమ్మెల్మే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ లో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. వాటిని పరిశీలించి, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా విషయం తెలియబరిచి, తక్షణమే వాటిని పరిష్కరించవల్సిందిగా ఆదేశించారు. ప్రజలు అందించిన అర్జీల్లో నూతన ఫించన్లు, భూ సమస్యలు, రెవిన్యూ సమస్యలు, వైసీపీ హాయంలో జరిగిన భూ కబ్జాల వంటి అనేక సమస్యలు ఉన్నాయి.

# సైబర్ మాయగాళ్ల 'ఉచిత' వలకు చిక్కకండి..!

- 'ఫ్రీ వై-ఫై' ప్రమాదాలపై జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి హెచ్చరిక.
- సోషల్ మీడియాలో పుకార్లొద్దు.. బాధ్యతగా ఉండండి.
- జిల్లా ఎస్పీ.

**జనసముద్రం న్యూస్, మదనపల్లె, ఏప్రిల్ 04:**
ఆధునిక కాలంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల జిల్లా ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, అన్నమయ్య జిల్లా ఎస్పీ, ప్రజలకు సూచించారు. ముఖ్యంగా ఉచితంగా లభించే వై-ఫై నెట్‌వర్క్‌ల ద్వారా కొత్త రకమైన మోసాలు వెలుగులోకి వస్తున్నాయని, వీటి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**ఉచిత వై-ఫైతో డేటా చోరీ!**
కాఫీ షాపులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి బహిరంగ ప్రదేశాల్లో లభించే ఉచిత వై-ఫై నెట్‌వర్క్‌ల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ సూచించారు. "ఫ్రీ వై-ఫై" పేరుతో జరుగుతున్న ఈ కొత్త రకమైన ఫిషింగ్ దాడుల ద్వారా మోసగాళ్లు మీ వ్యక్తిగత సమాచారాన్ని, మాల్వేర్ ద్వారా డేటాను తస్కరించే అవకాశం ఉందని హెచ్చరించారు. పబ్లిక్ వై-ఫై వాడుతున్నప్పుడు బ్యాంకింగ్ లావాదేవీలు, ఆన్‌లైన్ షాపింగ్ చేయవద్దు. అపరిచిత వై-ఫై హాట్‌స్పాట్‌లకు ఫోన్లను కనెక్ట్ చేయకపోవడమే శ్రేయస్కరం. ఖాతాలకు బలమైన పాస్‌వర్డ్‌లతో పాటు 'టూ స్టెప్ వెరిఫికేషన్' తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి.

**లింకులు క్లిక్ చేస్తే.. నిధులు మాయం!**
ప్రభుత్వ పథకాల పేరుతో వచ్చే అపరిచిత లింకులను నమ్మి క్లిక్ చేయవద్దని ఎస్పీ స్పష్టం చేశారు. పథకాల దరఖాస్తు కోసం అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే సంప్రదించాలని, ఎవరికీ బ్యాంక్ వివరాలు, ఓటీపీ లేదా పిన్ నంబర్లు పంచుకోవద్దని కోరారు. ఒకవేళ ఎవరైనా ఆర్థికంగా సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

**సోషల్ మీడియా లో.. జాగ్రత్త!**
సోషల్ మీడియాలో బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని ఎస్పీ కోరారు. వాట్సాప్, ఫేస్‌బుక్ ఇతర సామాజిక మాధ్యమాలలో వచ్చే ప్రతి వార్తను నిజమని నమ్మి ఇతరులకు షేర్ చేయవద్దు. అది



సమాజ శాంతికి భంగం కలిగించేలా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటాం.

**అపరిచితులతో స్నేహం వద్దు:**
ఫేక్ ప్రొఫైల్స్ ద్వారా వచ్చే రిక్వెస్ట్‌లను అంగీకరించవద్దు. ఆకర్షణీయమైన మాటలకు లోబడి వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు పంపించి ఇబ్బందుల్లో పడవద్దు.

**చట్టపరమైన చర్యలు:**
సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టినా, రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినా ఉపేక్షించేది లేదని, వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
సైబర్ నేరాల రహిత అన్నమయ్య జిల్లాగా తీర్చిదిద్దడంలో పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.

# వార్షిక బ్రహ్మోత్సవాలు వాలు ఈనెల 26 నుండి మే 6 వరకు

**నెల్లూరు, (నెల్లూరు రూరల్)
ఏప్రిల్ 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరు జిల్లా నరసింహకొండ వద్ద వెలసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వాలు ఈనెల 26 వతేదీ నుండి మే 6 వతేదీ వరకు నిర్వహించనున్న నేపధ్యంలో బక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగా కుండా నిర్వహించాలని రెవిన్యూ డివిజినల్ అధికారి అనుషా సంబంధిత అధికారులకు సూచించారు.
శనివారం నరసింహ కొండలోని సమావేశ హాలులో బ్రహ్మోత్సవాలు నిర్వహణపై ఆయా శాఖల అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం ప్ర సంవత్సరం బ్రహ్మోత్సవాలు నిర్వహణ
సమయములో వచ్చిన లోటుపాట్లను పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎండా కాలం ద్రష్ట్యా వేసవి తాపం తగలకుండా చలువ పందిళ్ళు, మంచినీరు, ఓ.ఆర్.యస్ ప్యాకెట్లు , మజ్జిగ అందచేశాల చర్యలు తీసుకోవాలాన్నారు. క్యూ లైన్లు క్రమ పద్ధతిలో భక్తులకు త్వరితగతిన దర్శనం కలిగేలా ఏర్పాటుచేయాలన్నారు. నిరంతర




విధ్యుత్ సరఫరా చేసేలా అవసరమైన చోట ట్రాన్స్ ఫార్మర్లు, జనరేటర్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రధమ చికిత్సా కేంద్రాలు, అత్యవసర మందులు, అంబులెన్సు లు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేలా పారిశు ధ్యపనులు చేపట్టాలని సంబంధిత పంచాయతి అధికారులకు సూచించారు.
ఆలయ చైర్మన్ అచ్యుత శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ సిబ్బంది, ధర్మకర్తల మండలి సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలును విజయవంతం అందరు కృషి చేయాలన్నారు. క్యూ లైన్లు పకడ్బందిగా నిర్వహించాలన్నారుభక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు.
రాష్ట్ర నాయకులు గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ దేవాదాయ శాఖ సిబ్బంది, ధర్మ కర్తలు, సిబ్బంది పరస్పర సహకారంతో పనిచేయాలనారు. సిబ్బంది డ్యూటీల కేటాయింపు చార్ట్ ని సిద్ధం చేయాలని, ఎవరి ఎవరికీ ఎక్కడ విధులు కేటాయించారో తెలియ చేయాలన్నారు. గత సంవత్సరం బ్రహ్మోత్సవాలు నిర్వహణను దృష్టిలో పెట్టుకొని అందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు.
ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి గోపి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు నిర్వహణకు తీసుకొన్న ఏర్పాట్ల గురించి వివరించారు. చలువ పందిళ్ళు, ప్రాసాదాలు విక్రయ కేంద్రాలు , క్యూ లైన్ల ఏర్పాటు తదితరములు గురించి వివరించారు.
ఈ కార్యక్రమములో వివిధ శాఖ అధికారులు, ఆలయ ధర్మ కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండర్ -07 చెస్ పోటీలు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
ఏప్రిల్ 4 ద్వారకాతిరుమల.**
ద్వారకాతిరుమల ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండర్ -07 చెస్ ఛాంపియన్ షిప్ 2026 పోటీలు ఓపెన్ , గర్ల్స్ విభాగంలో ఆంధ్రా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.
ఈ పోటీలు శనివారం, ఆదివారం రెండు రోజులు జరగనున్నాయని విజేతలను ఎంపిక చేసి ఆదివారం బహుమతులు ప్రధానం చేస్తామని ఆంధ్ర చెస్ అసోసియేషన్ చైర్మన్ కె.వి.వి.శర్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్షేత్ర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్య వైశ్య కళ్యాణ మండపం ట్రస్ట్ వైస్ చైర్మన్ బోండాడ రామ్ మోహన్ రావు , అలాగే ఆంధ్ర చెస్ అసోసియేషన్ చైర్మన్ కె.వి.వి. శర్మ హాజరై టోర్నమెంట్‌ను సంయుక్తంగా ప్రారంభించారు.
ఈ చెస్ ఛాంపియన్షిప్ లో పాల్గొనేందుకు రాష్ట్ర నలుమూలల నుండి పార్టిసిపెంట్స్ వచ్చారు. గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు,ఆర్య వైశ్య కళ్యాణమండపం ట్రస్ట్ నెంబర్ ఈ చెస్ చాంపియన్షిప్ నిర్వహించడానికి ఆర్యవైశ్య





కళ్యాణమండపం తరఫున అన్ని ఏర్పాట్లు చేశారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి బాలురు మరియు బాలికలు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. బాలుర విభాగంలో 69 మంది, బాలికల విభాగంలో 40 మంది పాల్గొన్నారు.
బాలుర విభాగంలో మొత్తం 4 రౌండ్లు, బాలికల విభాగంలో 3 రౌండ్లు నిర్వహించబడ్డాయి. బాలుర విభాగంలో అన్ని 4 రౌండ్లు గెలిచి అగ్రస్థానంలో నిలిచిన ఆటగాళ్లు:
కుప్పాల టోనిష్
నాగం అర్జున్
కర్రి సుహృత్
కటారపు జోషువా మాగ్నస్
రామ్ జి శర్వానంద్.
బాలికల విభాగంలో 3 రౌండ్లు ముగిసిన తరువాత అగ్రస్థానంలో ఉన్న ఆటగాళ్లు:
ప్రియంశిక విశాలి కె
లక్ష్మి వైష్ణవి
యెర్నేని రాగ్విక
లింగంపల్లి వర్ణాధ్య
సాయి శ్రీ బస్వ వేద
రేపు బాలురకు 3 రౌండ్లు, బాలికలకు 3 రౌండ్లు నిర్వహించబడతాయి.
ఈ టోర్నమెంట్‌ను మణికంఠ పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా చెస్ డెవలప్‌మెంట్ అండ్ ప్లేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాలూరి కిరణ్ కుమార్ , కార్యదర్శి కన్నా సూర్య నాగేశ్వరరావు , టోర్నమెంట్ డైరెక్టర్ ఎన్.ఎం. ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు అన్ని రంగాల్లో రాణించాలి: వేముల నాగరాజు.

**జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా ఏప్రిల్ 4 ద్వారకాతిరుమల.**
బీసీలంతా ఏక తాటిపైకి వచ్చి అన్ని రంగాల్లో రాణించాలని బీసీ సెల్ అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు . ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలలో గోపాలపురం నియోజకవర్గ స్థాయి బిసి సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ.. గోపాలపురంలో ఈ నెల 11వ జరిగే జ్యోతిరావు పూలే జయంతి వేడుకలకు బీసీలంతా భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీలకు పెద్దపీట వేసి తగిన గుర్తింపు తెచ్చింది .తెలుగుదేశం పార్టీ అని అన్నారు. మండల పార్టీ కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ మాట్లాడుతూ ...కూటమి ప్రభుత్వానికి అండదండగా ఉండాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గోపాలపురం





ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు బీసీలకు ఎటువంటి సమస్య వచ్చిన సకాలంలో స్పందించి పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఆయన్ని కలిసి సమస్య చెప్పే అవకాశం లేకపోయినా ఫోన్ చేసినా చాలు స్పందించే వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి మన మద్దిపాటి అని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు రొంగల సత్యనారాయణ, రాష్ట్ర ఆజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరా సాహెబ్, నేతలు మునీశ్వరరావు, బొర్రా వీర వెంకట సత్యనారాయణ, 4 మండలాల బీసీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.కొత్తూరు గ్రామానికి ప్రత్యేక అధికారిగా బాలమురళి కృష్ణ బాధ్యతల స్వీకారం.

**జిల్లాఇంచార్జి జనసముద్రం న్యూస్.ఏప్రిల్ తేది 4**
అల్లూరి జిల్లా,కొయ్యూరు మండల పరిధిలోని ఆర్.కొత్తూరు గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారిగా బాలమురళి కృష్ణ బాధ్యతలు స్వీకరించడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది.
ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు ఆయనకు హృదయపూర్వక స్వాగతం పలుకుతూ శు భాకాంక్షలు తెలియజేశారు.బాలమురళి కృష్ణ సమర్థ నాయకత్వం, పారదర్శక పరిపాలనతో గ్రామ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యల




పరిష్కారంలో ఆయన ముందుండి పనిచేస్తారని ఆశాభావం వ్యక్తమవుతోంది. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతారని గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు.

# శభాష్ తల్లీ.... మీ పోరాటం స్ఫూర్తి దాయకం అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



**జిల్లా ఇంచార్జి జనసముద్రంన్యూస్ ఏప్రిల్ తేది 4**
అల్లూరి జిల్లా పాడేరు శభాష్ తల్లీ మీ పోరాటం ఆదివాసీలకు స్ఫూర్తి దాయకమని అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం దొడ్డవరం ఆదివాసీ మహిళలను అభినందించారు.పాడేరులో జరిగిన ఆదివాసీ సత్యగ్రహ యాత్రలో పాల్గొన్న అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం దొడ్డవరం ఆదివాసీ మహిళలను పలకరించి గత సంవత్సర కాలంగా మీరు చేస్తున్నా పోరాటం, గిరిజనేతరుడు కడుతున్న ఇల్లును కూల్చడం సోషల్ మీడియాలో చూసానని, ఆదివాసీ చట్టాలు అధికారులు సక్రమంగా అమలు చేయకపోతే ఆదివాసీలే అమలు చేసుకొంటారని, రక్షించుకొంటారని, అక్రమంగా నిర్మిస్తున్న ఇంటిని మీరు కూల్చకపోతే మేమే కూల్చుతామని అధికారులకు చెప్పి మరి కూల్చివేయడం మీ పోరాట పటిమకు నిదర్శనమని, అక్రమ నిర్మాణాలు జరిగే మిగతా చోట్ల కూడా ఆదివాసీలు మీలాగా చైతన్యం కావాలని, సంవత్సర కాలంగా అధికారులు చుట్టూ తిరుగుతుంటే అధికారులు నిర్లక్ష్యం వహించడం మంచిది కాదని,చట్టంలో ఉన్నది అమలు చేయడానికి ఎందుకంతా నిర్లక్ష్యమని అన్నారు.అక్రమ నిర్మాణం కూల్చినందుకు మా పైనా కేసులు పెడతామని భయపెడుతున్నారని మహిళలు ఎమ్మెల్యేతో అంటే ఆదివాసీ సమాజం చూస్తూ ఊరుకోదని,మీకు అండగా ఉంటుందని,భయపడవద్దని ఆదివాసీ సమాజానికి మీరు ఆదర్శమని ఎమ్మెల్యే అన్నారు.

# బస్సు ఢీకొని ప్రయాణికుడుకి గాయాలు.



డ్రైనేజీలో పడి గాయాలైన ప్రయాణికుడు.



బస్టాండ్ బయట వద్ద వేచి ఉన్న ప్రయాణికులు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 4 ద్వారకా తిరుమల.**
ద్వారకాతిరుమల శ్రీ వారి ఆలయానికి వచ్చే యాత్రికులకు బస్సు ప్రయాణం ఇబ్బందిగా మారింది. శనివారం ఆలయానికి వేలాది మంది భక్తులు విచ్చేశారు. తిరుగు ప్రయాణం అయ్యే క్రమంలో బస్టాండ్ కు చేరుకున్నారు. బస్సులో తక్కువగా ఉండడంతో బస్టాండు బయట బస్సు ఎక్కే ప్రయత్నంలో ఏలూరుకు చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తిని బస్సు లోపలికి వెళ్ళే క్రమంలో ఢీ కొని పక్కనే ఉన్న డ్రైనేజ్ లో పడి తలకు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు గాయపడిన వ్యక్తిని పీహెచ్సీ హాస్పిటల్ కు తరలించారు.భక్తుల రద్దీ ఎక్కువ ఉండటంతో ప్రయాణికులు బస్సుల కోసం తోపులాట ,ముందు ఎక్కాలనే కుతూహలంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.
ఆర్టీసీ అధికారులు బస్సు లోపలికి వెళ్లే ప్రదేశంలో రోడ్డు ఇరువైపులా పీట్ట గోడ ఏర్పాటు చేయాలని భక్తులు, స్థానికులు వాపోతున్నారు.


# కీ"శే"మిట్టపల్లి శ్రీరాములు జ్ఞాపకార్థం అన్నప్రసాద భోజనాలు పంపిణీ ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో






**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఏప్రిల్ 4:**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో అన్నప్రసాద భోజనాల పంపిణీకి దాతలుగా కీర్తిశేషులు మిట్టపల్లి శ్రీరాములు జ్ఞాపకార్థం అన్నప్రసాద భోజనాలకు సహకరించిన వారు మిట్టపల్లి భాగ్యమ్మ వారి కుమారులు మిట్టపల్లి శివరామ్ ధర్మపత్ని రమాదేవి మిట్టపల్లి అమరేశ్వరరావు ధర్మపత్ని కళ్యాణి మరియు కుటుంబ సభ్యులు సహకారం అందించారు. శివరామ్ మాట్లాడుతూ... మనిషి ఆకలి తీర్చడం గొప్ప సేవా కార్యక్రమం అన్ని దానాల్లో మిన్న అన్నదాన కార్యక్రమానికి తమవంతుగా సహకారం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, ఇంటర్నేషనల్ వాసవి జాగృతి నాయకులు ముచ్చర్ల రామకోటేశ్వరరావు, గుండా ఉండమామహేశ్వరరావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు పల్లా పద్మ, సముద్రాల పద్మ, మద్దు హైమావతి, సూరే ధనలక్ష్మి, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, కోట వరలక్ష్మి, గుండా ప్రసన్న, ఊటుకూరి వెంకాయమ్మ, భాను తేజ, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో అమరావతి బిల్లు ఆమోదం - గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హర్షం



**గన్నవరం, జనసముద్రం ప్రతినిధి సురేష్**
అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందడంపై గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ శనివారం సాయంత్రం ఆయన తన నివాసంలో దీపాలు వెలిగించి, అమరావతికి తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విజయం కేవలం ఒక ప్రాంతానికో లేదా ఒక పార్టీకో పరిమితమైంది కాదని, ఇది రాష్ట్ర ప్రజలందరి విజయం అని కొనియాడారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి విషయంలో స్పష్టమైన వైఖరితో ముందుకు సాగడం వల్లనే ఈ ఫలితం దక్కిందని ఆయన అభిప్రాయపడ్డారు.
అమరావతి అనేది కేవలం కాంక్రీటు కట్టడం కాదని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అని వెంకట్రావు పేర్కొన్నారు. "నా రాజధాని అమరావతి" అని ప్రతి ఒక్కరూ గర్వంగా చాటి చెప్పాల్సిన అవసరం ఉందని, ఈ ప్రాంతం ప్రపంచ స్థాయి రాజధానిగా అభివృద్ధి చెందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
రాజధాని నిర్మాణానికి ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోవడంతో ఇకపై అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని ఆయన వెల్లడించారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని గన్నవరం నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.
పార్లమెంట్‌లో బిల్లు ఆమోదానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram